
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 219 విశాఖపట్నం, 13 జూన్ 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ఊళ్లోలేను- మా ఇంటికి రాకండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జూన్ 13వ తేదీ మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు జన్మదినం. అయితే అత్యవసర ప్రయాణం కారణంగా తాను నగరంలో ఉండడం లేదని స్వయంగా శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే అభిమానులు ఈ విషయాన్ని గమనించి, రావద్దని, వచ్చి నిరుత్సాహపడవద్దని రమేష్‌బాబు తన అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

## జగనన్న విద్యాకిట్‌లు పంచిన కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్క విద్యార్థి విద్య పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. సోమవారం ఉదయం నాలుగవ విడత జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమం భీమిలి మండలం, చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా , క్రోసూరు లో ప్రారంభించగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు . పేద ప్రజలు సైతం తమ పిల్లల్ని కార్పొరేట్ స్థాయిలో చదివేలా ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నదని అన్నారు. పాఠశాలలు తెరచేసరికి విద్యార్థులకు

(మిగతా 2లో)

## ప్రమాదభరిత నివాసాల పరిరక్షణకై ఉన్నతస్థాయి సమావేశం

**విజయవాడ, (పీఐబీ):** త్వరలో రాబోయే 'బిపర్ జాయ్' చక్రవాకాన్ని దృష్టిలో పెట్టుకొని తలత్తే స్థితిని ఎదుర్కోవడానికి గుజరాత్‌తోపాటు, కేంద్ర మంత్రిత్వ శాఖలు /ఏజెన్సీల సన్నాహాలను సమీక్షించడం కోసం సోమవారం జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు.

అపాయం బారిన పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలలో నివశించే ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం సురక్షితంగా ఖాళీ చేయించడానికి వీలుగాఅన్ని సాధ్యమైన చర్యలను తీసుకోవాలని సీనియర్ అధికారులను ప్రధాన మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా, విద్యుత్తు, టెలికమ్యూనికేశన్స్, ఆరోగ్యం, త్రాగునీరు.. వగైరా



అత్యవసర సేవల ను అన్నింటినీ తగిన జాగ్రత్త చర్యలతో సంభాళించాలని ఆయన సూచించారు. వాటికి ఏవైనా నష్టాలు వాటిల్లితే, ఆయా సేవల ను తక్షణం పునరుద్ధరించాలి అని పేర్కొన్నారు. పశువుల సురక్ష విషయం లో కూడా పూచీ పడాలి అని ఆయన ఆదేశాలు ఇచ్చారు. కంట్రోల్ రూములు వారం లో 24 గంటలు క్రియాత్మకం గా వ్యవహరించాలి అని ఆయన ఆదేశించారు.

'బిపర్ జాయ్' చక్రవాకం తీవ్రమైనటువంటి తుఫాను గా మార్పు చెంది గంట కు 125 నుండి 135 కిమీ వేగం మొదలుకొని గంటకు 145 కిమీ వరకు ఈదురు గాలుల తో కూడి ఉండి జూన్ 15 వ తేదీ నాడు మధ్యాహ్నాని కల్లా గుజరాత్ లోని మాండవి మరియు పాకిస్తాన్ లోని కారాచీ ల మధ్య తీరాన్ని దాటే సూచనలు ఉన్నాయి అని భారతదేశం వాతావరణ అధ్యయన విభాగం (ఐఎమ్ డి) ఈ సమావేశం లో వెల్లడించింది. దీని ద్వారా గుజరాత్ లోని కోస్తా తీర ప్రాంత జిల్లాల లో భారీ వర్షపాతం ఉండవచ్చని కచ్ఛ్, దేవభూమి ద్వారక మరియు

(మిగతా 2లో)

## పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన స్వచ్ఛభారత్ సంయుక్త కార్యదర్శి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ జాయింట్ సెక్రటరి రూపామిశ్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె ఆర్. కె. బీచ్ రోడ్డు, హనుమంతువాక నుండి సింహాచలం వరకు బీఆర్టీఎస్ రోడ్డును జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంపై దృష్టి సారించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా బీఆర్టీఎస్ లో రోడ్ల ప్రక్కల మార్జిన్లలో వ్యర్థాలు లేకుండా చూడాలని, మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగర పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా ఎప్పటి చెత్తను అప్పుడే యార్డులకు తరలించాలని, ప్రతి ఇంటి నుండి తడి-పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలని, సేంద్రియ ఎరువును ప్రోత్సహించాలని, ముఖ్యంగా ప్రజలలో పారిశుధ్యంపై విషయ అవగాహన పెంపొందించాలని, ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమం చేపట్టాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. బీచ్ లోని సందర్శకులు, పర్యాటకులు వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాల యొక్క వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేసే విధంగా చూడాలన్నారు. వ్యాపారస్తులు తమ దుఖాణాల ముందు తప్పని సరిగా 2 బిన్లు ఉండాలన్నారు.

(మిగతా 2లో)

## డీఆర్వో నేతృత్వంలో నేటి నగర స్పందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా డి ర్ ఓ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన వెబ్ సైట్ లో

(మిగతా 2లో)

## పండుగలా విద్యాకానుక.. మేనమామగా సంతోషిస్తున్నా



**పల్నాడు:** వీళ్లు చిన్నారులు వీళ్లకు ఓటు హక్కు లేదు.. పట్టించుకోవాల్సిన అవసరం లేదు అనేది గతం. కానీ, ఇవాళ వాళ్ల జగన్ మామ ప్రభుత్వంలో విద్యాకానుక ఓ పండుగలా జరుగుతోంది. ఒక ఎమ్మెల్యే దగ్గరి నుంచి ప్రతీ ప్రజాప్రతినిధులందరూ పిల్లలతో కలిసి ఈ పండుగలో పాల్గొంటుడడం.. ఆ పిల్లల మేనమామగా సంతోషపడుతున్నా: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా.. సోమవారం పల్నాడు జిల్లా క్రోసూర్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారాయన. "పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యాకానుక అందిస్తున్నాం. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యార్థులకు విద్యాకానుక కిట్లు ఇస్తున్నాం. కిట్లలో మెరుగైన మార్పులు తెచ్చాం. ప్రతీ విద్యార్థికి మూడు జతల యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, షూస్, సాక్సులు అందిస్తున్నాం. నోట్ బుక్స్, వర్క్ బుక్స్?, బైలింగువల్ పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలతో పాటు బ్యాగు సైజులు పెంచాం. యూనిఫామ్ డిజైన్‌లోనూ మార్పులు చేశాం అని తెలిపారాయన.

ఈ ఒక్క పథకం మీదే ఈ నాలుగు ఏళ్లలో ఈ పిల్లల మేనమామ ప్రభుత్వం అక్షరాల రూ. 3,366 కోట్లు ఖర్చు చేశామని చెప్పడానికి గర్వపడతున్నాం అని సీఎం జగన్ చెప్పారు. ఈ ఏడాది 43.10 లక్షల మంది విద్యార్థులకు 1,042.53

(మిగతా 2లో)

## ప్రతిరోజు యోగ సాధనతో అనారోగ్య సమస్యలు దూరం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఒక సంబంధిత వ్యాధి తగ్గాలి అంటే సంబంధిత యోగ సాధన చాలా అవసరం అని స్వామి రిత్ దేవ్ జీ అన్నారు . భారత్ పతాంజలి యోగ పీఠం హరిద్వార్ నుంచి విచ్చేసిన అఖిల భారత ఉపాధ్యక్షులు స్వామి రిత్ దేవ్ జీ మాట్లాడుతూ ఎన్నో రోగాలను దరిచారని విధంగా భారతదేశానికి పుట్టినిల్లు అయినటువంటి యోగ నేడు ప్రపంచ దేశాల్లో ఎంతో ప్రతిష్ట చాటుతుందని అన్నారు. పట్నంలోని జార్జ్ క్లబ్ వేదికగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు భారత స్వాభిమాన ట్రస్ట్ యోగా గురువు దొరమ్మ నాయుడు సారథ్యంలో నిర్వహిస్తున్న కేంద్రానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మాస ఉత్సవాలు జరుగుతున్నాయని దీనిలో భాగంగా అన్ని యోగా కేంద్రాల నందు యోగాసాధకులను ఉత్సాహపరుస్తూ.. యువకులు అధిక సంఖ్యలో సోషల్ మీడియా తదితర ప్రచారాన్ని మరింత ఉత్సాహాన్ని కలిగేలా ప్రతి సంవత్సరం లానే జూన్ 21న, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపేందుకు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈ సంవత్సరం 'మానవత్వం కోసం యోగా' అనే థీమ్‌పై వరల్డ్ వైడ్ గా యోగా వేడుకలు జరుగనున్నాయి. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే ఇంటర్నేషనల్ యోగా డే యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసం. 'యోగ' అనే పదం సంస్కృతం నుండి పుట్టింది. నేడు ఇది ప్రపంచవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆచరించ బడుతోంది. జనాదరణ పొందుతూనే ఉంది. 177 దేశాల మద్దతుతో భారతదేశం చొరవతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా 2014లో ప్రకటించింది. సాధకులు అందరూ కి కేవలం కొద్ది రోజుల్లోనే డయాబెటిస్ ను తగ్గించవచ్చు అన్నారు. ఆరోగ్యానికి బషిరిక, ప్రాణాయామం వంటి సాధన కీలకమన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర పతాంజలి యోగ సమితి అధ్యక్షులు చినబాబు, యోగ గురువులు మాదేటి జనార్దన్(జగన్), బుద్ద రమేష్, నాగులపల్లి, తుమ్మపాల యోగ సంఘాల



(మిగతా 2లో)

## జాతీయ టైక్వాండో ప్రీమియర్ లీగ్‌లో విశాఖ వీరుడు



మస్కట్ విడుదల సందర్భంగా విశాఖ టైక్వాండో వీరుడు దుర్గారావు, జయంతి రెడ్డి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జూన్ 22 నుండి 25 వరకు ఢిల్లీలోని సిరీ ఫోర్ట్ ఇండోర్ స్టేడియంలో జరుగనున్న జాతీయస్థాయి టైక్వాండో ప్రీమియర్ లీగ్ పోటీలలో విశాఖ నగరానికి చెందిన పెంటకోట దుర్గారావు పాల్గొంటున్నట్లు గ్రాండ్ మాస్టర్ జయంతి రెడ్డి సోమవారం నాడు ముంబైలో తెలియజేశారు. మునుపెన్నడూ జరగని విధంగా ఈ పోటీలలో దేశంలోని కొందరు సెలిబ్రెటీలను, పారిశ్రామికవేత్తలను, ప్రభావ శీలురైన వ్యక్తులను కూడా ఆహ్వానించినట్లు జయంతి రెడ్డి తెలిపారు. టైక్వాండో క్రీడా దేశవ్యాప్తంగా అత్యంత అధికమైన ప్రజాదరణ పొందాలని, దీనివలన స్వీయరక్షణే కాకుండా క్రీడాకారుల ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రాధాన్యత లభిస్తుందని గ్రాండ్ మాస్టర్ జయంతి రెడ్డి తెలిపారు. ప్రతీ గ్రూపులోను ఆరు టీములు ఉంటాయని, 58.1 కిలోల నుండి 67.9 కిలోల బరువు గల క్రీడాకారులు రెండు గ్రూపులుగా మొత్తం 12 టీములు ఈ పోటీలలో ఉంటాయని ఈ పోటీలను నిర్వహించేందుకు జి.శ్రీనివాస్, ఎ.రవి, ఎం.డి.నయీమ్ సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారని వారు తెలిపారు.

టైక్వాండో ప్రీమియర్ లీగ్ చీఫ్ కమిషనర్‌గా ప్రముఖ గ్రాండ్ మాస్టర్ మరియు ఇంటర్నేషనల్ డిజైజర్ గ్రాండ్ మాస్టర్ జాన్ లీ మరియు ఇంగ్లాండ్ నుండి గ్రాండ్ మాస్టర్ ఓరా, వరల్డ్ టైక్వాండో మరియు కుకీ వన్ వరల్డ్ నుండి అబ్జర్వర్లతో పాటు ప్రముఖ సౌత్ కొరియా వ్యాపార దిగ్గజాలు కూడా విచ్చేస్తున్నారని వారు తెలిపారు. సోమవారం నాడు ముంబైలో ఈ పోటీలకు సంబంధించిన మస్కట్‌ను విడుదల చేశారు.

## ఎంఈఎస్ బిల్డర్ల సంఘం నూతన కార్యవర్గం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంఈఎస్ బిల్డర్ల విశాఖపట్నం శాఖ కార్యవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. 2023-25 కాలానికి గాను ఛైర్మన్‌గా జీవీరెడ్డి, సీనియర్ వైస్ ఛైర్మన్‌గా డి.సూరిబాబు, వైస్‌ఛైర్మన్లుగా ఎస్.రాజశేఖర్, ఎం.వి. రమణ, పి.నారాయణరావులు ఎన్నిక కాగా గౌరవ కార్యదర్శిగా బి.వి.ఎస్. సుబ్బరాజు, గౌరవ సంయుక్త కార్యదర్శులుగా అనంతరాజు, జి.శంకర్‌రెడ్డి, బి.వేణుగోపాలరావు ఎన్నికయ్యారు. గౌరవ కోశాధికారిగా డి.ఇ.వి.రామ్ ప్రసాద్‌రెడ్డి (విస్సు), కౌన్సిల్ సభ్యులుగా సి.బాల సతీష్, యు.వి.రామకృష్ణరాజు (వాసు), సి.హెచ్.సుదర్శన్, సి.హెచ్. మంగపతిరావు, బి.రమేష్‌రెడ్డి, ఎస్.అప్పారావులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక మొత్తం ఏకగ్రీవంగా జరిగిందని ఎన్నిక నిర్వాహక ఛైర్మన్ మేజర్ పి.ఆర్.రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎల్.వి. ప్రసాద్‌లో కంటి శుక్లాలు పట్ల ఉచిత అవగాహన కార్యక్రమం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ జూన్ నెలను శుక్లాల మాసంగా గుర్తించి, శుక్లాల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టారు.ఇందులో భాగంగా స్థానిక ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, జి.ఎం.ఆర్. వరలక్ష్మి క్యాంపస్, వైజాగ్ వారు కూడ శుక్లాల అవగాహన మరియు శస్త్ర చికిత్స పట్ల అవగాహన కారక్రమాలు నిర్వహిస్తున్నారు.

వయసు రీత్యా కంటిలో శుక్లాలు (కాటరాక్ట్ ) ఏర్పడటం సహజం. ఇందుకు మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, కంటి గాయాలు, ఇన్‌ఫెక్షన్లు మరియు కొన్ని రకాల మందులు దీర్ఘకాలం వాడటం మరియు పొగత్రాగటం శుక్లాలు పెరగటానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చును. చదవటం మరియు వాహనం నడపటం వంటి వాటి కోసం కళ్ళజోడు అవసరమైనప్పటికి, కంటి చూపును పునరుద్ధరించుటకు శుక్లాల శస్త్ర చికిత్స ఒక్కటే చక్కని పరిష్కారం. ఇప్పుడు శుక్లాల శస్త్ర చికిత్సలో పురోగతి సాధించటమే కాక కళ్ళద్దాలు మరియు కాంటాక్ట్ లెన్సవసరం లేకుండానే దృష్టి సమస్యను పరిష్కరిస్తున్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా అంధత్వానికి శుక్లం అనేది



ఒక ప్రధాన కారణం. ఈ శుక్లం వల్ల వచ్చె అంధత్వాన్ని సాధారణ శస్త్ర చికిత్స ద్వారా నివారించ వచ్చును. శుక్లం శస్త్ర చికిత్స 98% విజయాలు రేటు కలిగి ఉన్నది. శుక్లం ప్రారంభ దశలో కళ్ళద్దాలు మార్చుకుంటే కొంత ప్రయోజనం ఉన్నప్పటికీ, శుక్లం పెరిగేకొలది శస్త్ర చికిత్స మాత్రమేసరియైన ఎంపిక అవుతుంది. శుక్లాలు శస్త్ర చికిత్స అనంతరం అవి తిరిగి రావు కానీ కాలానుగతంగా మసక చూపు రావచ్చును. శుక్లాల శస్త్ర చికిత్సలో

(మిగతా 2లో)

# రేపు రక్తదాతల దినోత్సవం

**విజయవాడ, (పీఐబీ):** రాష్ట్ర ఎన్నికల సంఘంలో జాయింట్ సెక్రటరీ, వాలంటరీ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక & అధ్యకులు GV సాయి ప్రసాద్, ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా. 14.06.2023న స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు ఒక ప్రకటన లో తెలిపారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న రాష్ట్ర ఎన్నికల సంఘం, కొత్త HODS భవనం, రూమ్ నెం.130, 1వ అంతస్తు, APSEC సమావేశ గదిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘ కార్యదర్శి సమ్మతించారని, వాలంటరీ బ్లడ్ దొనార్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు రక్తదాన శిబిర నిర్వహణ ఉంటుందని తెలిపారు. రక్త దాతలు, ఆసక్తి ఉన్నవారు రూమ్ నెం. 130, 1వ అంతస్తు, APSEC సమావేశ గది కి నియమిత సమయంలో రాగాలని విజ్ఞప్తి చేశారు.

# మీ అవినీతి మరకలు మాకు అక్కర్లేదు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతికి సంబంధించిన మరకలు మాకు అక్కర్లేదని జనసేన పీఏసీ సభ్యులు పంతం నానాజీ స్పష్టం చేశారు.ఈనెల 14 నుండి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తున్న వారాహి యాత్రకు సంబంధించిన షెడ్యూల్ ఈ సందర్భంగా నానాజీ విలేకరులకు తెలిపారు.ఓ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయి సగటు మనిషి జీవితం భారంగా మారినప్పుడు పుట్టుకుని వచ్చినదే జనసేన వ్యవస్థ అని తెలిపారు .ఈనెల 14న పవన్ కళ్యాణ్ అన్నవరం శ్రీ సత్యదేవుని దర్శనం చేసుకుంటారని నానాజీతెలిపారు. అదే రోజు సాయంత్రం కత్తిపూడి గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు.ఆ రోజు రాత్రి గొల్లప్రోలులో బస చేస్తారని తెలిపారు.15, 16 తారీకుల్లో గొల్లప్రోలు, పిఠాపురం మండలాలలో జనసేన వారాహి యాత్ర ఉంటుందని తెలిపారు. 16న వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం, జనవాణి కార్యక్రమము, జర్నలిస్టులతో సమావేశం ఉంటుందని తెలిపారు. అదే రోజు సాయంత్రం పిఠాపురంలో ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని నానాజీ తెలిపారు. ఆరోజు రాత్రి కాకినాడ నాగమల్లి తోట సెంటర్లో ఉన్న హెలికాన్ టైమ్స్ లో పవన్ కళ్యాణ్ బస చేస్తారు తెలిపారు. 17న జనవాణి కార్యక్రమం,వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం ఉంటుందని 17 సాయంత్రం సర్పవరం సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని నానాజీ తెలిపారు.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ, జనసేన చేపడుతున్న అనేక సభలు సమావేశాలలో ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య తలేత్తిందా అని ప్రభుత్వం ప్రశ్నించారు. ప్రశాంతముగా జరిగే ఈ యాత్రకు సెక్షన్ 30 పెట్టి పాలనప్రభుత్వం తన బెరుకుతనాన్ని బయట పెట్టుకుందని ఎద్దేవా చేశారు. అలాగే కార్యకర్తల గాని, నాయకులు గాని ఎటువంటి భయాలు పడకుండా పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మహిళ బ్యాగ్ నుండి రూ. 60 వేలు చోరీ

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఆటోలో ప్రయాణిస్తుండగా 60000 వేలు నగదు పోయిందని ఈ విషయం పై కేసు నమోదు చేశామని కొత్తకోట ఎస్సై అట్టాడ విభూషణ రావు విలేకరులకు తెలిపారు.ఎస్ ఐ అందించిన వివరాలు ఇలాగ ఉన్నాయి రోలుగుంట మండలం గుండుపాడు పంచాయతీ కసిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన సింబోయినా వరహాలమ్మ అనే మహిళా (60) 11గంటల సమయంలో తన కుమార్తె తో పాటు రోలుగుంట మండలం జె. నాయుడు పాలెం వద్ద



కొత్తకోట వచ్చేంధుకు ఆటో ఎక్కిందని అప్పటికే ఆటో లో డ్రైవర్ తో పాటు మరొక ఇద్దరు వ్యక్తులు ఉన్నారని ఆమె తో పాటు ఉన్న బ్యాగ్ చూసి అప్పటికి ఆటో లో కూర్చున్న కొందరు వ్యక్తులు ఆటో దిగినప్పుడు బ్యాగ్ ఇస్తామని చెప్పిరని కొత్తకోట రాగానే తన బ్యాగ్ తనకి ఇచ్చేసారని ఆ మహిళ మార్కెట్ అంతా చేసుకున్న తర్వాత బ్యాగ్ తీసి చూసేసరికి అందులో ఉంచిన 60 వేల రూపాయలు డబ్బులు పోయాయని తన డబ్బులు దొంగతనం కీ గురి అయ్యాయని గమనించిన మహిళ ఆటో స్టాండ్ లో వెతకగా ఫలితం లేకుండా పోయింది వెంటనే స్థానిక కొత్తకోట పోలీస్ స్టేషన్ కీ పిర్యాదు చేయటం జరిగింది.

# ఫిర్యాదు దారులు సంతృప్తి చెందేలా జేకెసి



**విజయనగరం:** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు దారులను సంతృప్తి పరచడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. శత శాతం సంతృప్తి చెందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. అందిన ప్రతీ ఫిర్యాదును పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమంపై మండల, జిల్లా స్థాయి అధికారులంతా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు.

మండల ప్రత్యేకాధికారులు, ఆర్‌డిఓలు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్నకు చెబుదాం (జెకెసి), నాడూ-నేడు, గడప గడపకు మన ప్రభుత్వం, ఫ్యామిలీ ఫిజీషియన్, ఎస్.డబ్ల్యు.పి.సి. సెంటర్ల నిర్వహణ, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో మార్పు రావాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు శతశాతం సంతృప్తి చెందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, సూచించారు. అసంతృప్తిని వ్యక్తం చేసే వారి సంఖ్య క్రమంగా ఎందుకు పెరుగుతుందో పరిశీలించాలని ఆదేశించారు. కొంతమంది ఈ కార్యక్రమాన్ని నిర్లిప్తంగా తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఫిర్యాదు అందినా, తమ శాఖకు సంబంధం లేదన్న కారణంతో తిరస్కరించడం సరి కాదని, ఇతర శాఖలను సమన్వయము చేసుకొని వాటిని పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తాశిల్దార్లు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యము వహిస్తే మండల స్థాయి అధికారుల పైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, సిపిఓ బాలాజీ, జిల్లా అధికారులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు చేతులమీదుగా ఎన్టీఆర్ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు కాలసాని సాయి లక్ష్మణ్ ఏర్పరిచిన నోటు పుస్తకాలు, పలకలు,పెన్నులు బాల బాలికలకు పంపిణీ జరిగింది.అదేవిధముగా 280.వ రోజు అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారెజీలో ఎన్టీఆర్ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు కాలసాని సాయి లక్ష్మణ్ ఏర్పరిచిన వైట్



రైస్,బిరియాని పప్పు మామిడికాయ,పన్నీరు కర్రి,క్యాబేజీ ఫ్రై,సాంబారు పెరుగు, రసం, పచ్చడి, చిప్స్‌తో కూడిన భోజనాలు అందించారు. ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ తరుపున ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వీరబాబు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాంగం

మంగళవారం 13-06-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ఠ మాసం

తిథి : బ. దశమి ఉ. 11.29
నక్షత్రం : రేవతి రా. 03.54
వర్జ్యం : లేదు

# రోడ్డు విస్తరణ పనులలో అవినీతికి నిరసనగా ర్యాలీ




**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట మెయిన్ రోడ్డు విస్తరణ పనుల్లో పలు అవకతవకలు జరుగుతున్నట్టుగా పుకార్లు జరుగుతున్నాయని దీనికి సంబంధించిన అధికారుల వ్యవహార శైలి కూడా అలాగే ఉందని దీనికి నిరసనగా ఈరోజు ఉదయం శ్రీ శాంతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి ర్యాలీ,మానవహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

చోడవరం నుండి రోలుగుంట మండలం వరకు ఇటీవలే జరుగుతున్న రహదారి పనులు భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్తకోటలో మెయిన్ రోడ్డు విస్తరణ పనులు పారదర్శకంగా చేపట్టాలని ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు ఆయా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతి యూనియన్ అధ్యక్షులు బుంగా బుల్లిబాబు, ఉపాధ్యక్షులు తొల్లల శేఖర్, ప్రధాన కార్యదర్శి చెక్క నాగు,కార్యదర్శి చిటికలు ఎరుకు నాయుడు, కోశాధికారి ఉగ్గిన సత్తిబాబు, రూట్ మెంబర్లు, సంబంధిత ఆటో యూనియన్ సభ్యులు,సిపిఎం పార్టీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కె. గోవిందరావు, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి,వార్డు సభ్యులు కోసిరెడ్డి శివాజీ,సచివాలయం కన్వీనర్ భీమరాతి వెంకట్, వైస్సార్సీపీ జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ డిఎన్ఎస్ లక్ష్మిశీలం రాజేష్, గ్రామ ప్రజలు తదితరులు ఈ ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలియచేశారు.

## ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోనీ కన్నుమూత

ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ (86) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా లూకేమియాతో బాధపడుతున్న ఆయన శుక్రవారం ఆసుపత్రిలో చేరారు. ఈ రోజు తుది శ్వాస విడిచారు. ఇటలీకి ఆయన నాలుగుసార్లు ప్రధానిగా పని చేశారు. దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా గుర్తింపు పొందారు. ఇటలీలో ప్రస్తుతం మూడో సంపన్న వ్యక్తిగా ఉన్నారు. స్థానికంగా తిరుగులేని మీడియా అధినేతగా ఎదిగారు. అయితే, ఆయన జీవితం అనేక వివాదాస్పద అంశాలతో ముడిపడి ఉంది. విలాసాలు, లైంగిక ఆరోపణలు, అవినీతి కేసులు ఎదుర్కొన్నారు.

బెర్లుస్కోనీ మిలాన్ నగరంలో సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన అంతకుముందు క్రూజ్ షిప్ లో గాయకుడిగా ఉన్నారు. నిర్మాణ రంగం, మీడియా రంగంలో ప్రవేశించి అత్యంత ధనికుడిగా ఎదిగారు. 1994లో ఫోర్జా ఇటాలియా పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి ప్రవేశించారు. అదే ఏడాది మొదటిసారి ప్రధానిగా అధికారం చేపట్టారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## జగనన్న విద్యాకిట్‌లు పంచిన కలెక్టర్

అవసరమైన మొత్తం సామాగ్రిని విద్యాకానుక ద్వారా ప్రభుత్వమే అందిస్తోందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతోందన్నారు. ఈ విద్యాకానుక ద్వారా మూడు జతల ఏక రూప దుస్తులు, ఒక నాణ్యమైన స్కూలు బ్యాగు, ఒక జత బూట్లు , రెండు జతల సాక్సులు, ఒక బెల్టు, బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు (ఇంగ్లీష్/తెలుగు), వర్కు బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీ మొదలగు తొమ్మిది రకాల వస్తువులను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 87,413 మంది విద్యార్థులకు ఈ కిట్లను అందించటం జరుగుతుందన్నారు. ఈ కిట్లను ప్రధానోపాధ్యాయులు ద్వారా పిల్లలకు త్వరితిగతిన పంపిణి పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి గారు పిల్లల చదువుకు ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తున్నారని, దీని ద్వారా పిల్లలతో పాటు తల్లితండ్రులు కూడా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రత్యేక దృష్టి పెట్టి గోరుముద్ద పథకం కింద మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించటం జరుగుతోందన్నారు. ఈ రోజు నుంచి కొత్త విద్య సంవత్సరం ప్రారంభం అయిందని , ఇంకో వారం రోజుల పాటు హీట్ వేవ్ కారణంగా వేడి గాలులు ఎక్కువగా ఉంటాయి కనుక పిల్లలను బయట తిరగకుండా జాగ్రత్తలు వహించాలని ఉపాధ్యాయులకు , తల్లితండ్రులకు సూచించారు .

అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అతిథులతో కలిసి పంపిణీ చేసారు.

జగనన్న ఆణిముత్యాలు లో భాగంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు సర్టిఫికెట్ , మెమెంటో , నగదు బహుమతి కలెక్టర్ అందజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బాలల హక్కు కమిషన్ మెంబర్ జి.సీతారాం, డిఈఓ చంద్రకళ, సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోర్డినేటర్ శ్రీనివాస్ , విద్యా శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదభరిత నివాసాల పరిరక్షణకై ఉన్నతస్థాయి సమావేశం

జామ్ నగర్ లలో చాలా తీవ్రమైన వర్షాలు కురియవచ్చని, అలాగే జూన్ 14 వ, 15 వ తేదీల లో గుజరాత్ లోని పోర్ బందర్, రాజ్ కోట్, మోర్ బీ, జూనాగఢ్ జిల్లాల లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షపాతం ఉండవచ్చని తెలియ జేయడమైంది. చక్రవాకం స్థితి ఏర్పడిన జూన్ 6 వ తేదీ నాటి నుండి అన్ని సంబంధి రాష్ట్రాల కు మరియు ఏజెన్సీల కు తాజా ముందస్తు సమాచారాన్ని క్రమం తప్పక బులెటిన్ ల జారీ ద్వారా తెలియ జేయడం జరిగినట్లు ఐఎమ్ డి పేర్కొన్నది.

గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్ హెచ్ఎ) స్థితి ని వారం లో 24 గంటల ప్రాతిపదికన సమీక్షిస్తోందని, సంబంధిత కేంద్రీయ సంస్థల తో మరియు రాష్ట్ర ప్రభుత్వం తో సంప్రదింపులు సాగిస్తోందని కూడా వెల్లడించడం జరిగింది. ఎన్ డిఆర్ఎఫ్ 12 జట్టుల ను సిద్ధం గా ఉంచిందని, ఆ బృందాల కు పడవల ను, చెట్ల నరికివేత యంత్రాల ను టెలికం సామగ్రిని, తదితర అవసర వస్తువుల ను సమకూర్చడం తో పాటు, మరో 15 జట్టుల ను కార్యరంగం లో దిగేందుకు సన్నద్ధం చేయడమైందని వివరించారు.

సహాయం, వెతుకులాట మరియు రక్షణ కార్యకలాపాల కోసం భారతీయ కోస్తా రక్షక దళం మరియు నౌకాదళం ఓడల ను మరియు హెలికాప్టర్ లను మోహరించాయి. వీటికి తోడు వాయుసేన మరియు సైన్యాని కి చెందిన ఇంజనీర్ టాస్క్ ఫోర్స్ యూనిట్ లు పడవల తోను, రక్షణ ప్రధానమైన సామగ్రి తోను అవసరం తలెత్తిన వెనువెంటనే కార్యరంగం లోకి దిగేందుకు సిద్ధం గా ఉన్నాయి. నిఘా విమానాలు మరియు హెలికాప్టర్ లు కోస్తా తీరం వెంబడి క్రమానుగతం గా నిఘా ను కొనసాగిస్తున్నాయి. విపత్తు రక్షక జట్టులు (డిఆర్ టి స్) మరియు సైన్యం, నౌకాదళం, ఇంకా కోస్తా తీర ప్రాంత రక్షక దళాని కి చెందిన వైద్య చికిత్స బృందాలు (ఎమ్ టి స్) అప్రమత్తం అయ్యాయి.

చక్రవాకం వేళ లో అన్ని చర్యల ను తీసుకోవడాని కి గుజరాత్ ప్రభుత్వం సిద్ధం గా ఉంది అనే విషయాన్ని సైతం ప్రధాన మంత్రి కి వివరించడం జరిగింది. జిల్లా పాలన యంత్రాంగం తో సమీక్ష సమావేశాల ను ముఖ్యమంత్రి స్థాయి లో నిర్వహించడమైంది. ఏ అత్యవసర స్థితి ని అయినా తట్టుకోవడానికని రాష్ట్రం లోని పాలన సంబంధి యంత్రాంగాన్ని అంతటినీ సర్వసన్నద్ధం గా ఉంచడమైంది. అంతేకాకుండా, కేబినెట్ సెక్రటరి మరియు హోం సెక్రటరి లు గుజరాత్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో మరియు సంబంధిత కేంద్రీయ మంత్రిత్వ శాఖలు/ఏజెన్సీల తో నిరంతరం సంప్రదింపులు సాగిస్తున్నారు.

ఈ సమావేశం లో హోం మంత్రి, ప్రధాన మంత్రి కి ప్రిన్సిపల్ సెక్రటరి, కేబినెట్ సెక్రటరి మరియు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన స్వచ్ఛభారత్ సంయుక్త కార్యదర్శి

ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, సీఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి పద్మజ, జెడ్.పి. మల్లయ్య, పబ్లిక్ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్వో నేతృత్వంలో నేటి నగర స్పందన

నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని 24 గంటల్లోగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపాలన్నారు. పోర్టల్లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకి చెబుదాం అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎస్ ఎల్ ఎ పీరియడ్ అవ్వకముందే పిటిషన్ దారునితో మాట్లాడి వారికి వివరాలు తెలియజేసి పరిష్కరించాలన్నారు. ఎండోర్స్మెంట్ చేసేటప్పుడు అధికారులు దానిని నిర్ధారించి చేయాలన్నారు.

అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలన్నారు . అసంపూర్తిగా లేకుండా చూడాలన్నారు. అధికారులు తమకు అందిన దరఖాస్తులను పూర్తిగా చదివి, ఒకవేళ అది తమ శాఖకు సంబంధించింది కానట్లయితే దానిని సంబంధిత అధికారులకు పంపాలని, ఇటువంటి దరఖాస్తులను మానిటర్ చేయాలని అధికారులకు సూచించారు. జీవీఎంసీకి అర్జీలు అధికంగా వస్తున్నాయని, ఇంప్రూవ్మెంట్ చేయాలని తెలిపారు. గడువు తీరినప్పటికి వివిధ శాఖల లో అర్జీలు పెండింగ్ లో ఉండడం పై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు.

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో పాటు సచివాలయాల్లో ను, "జగనన్నకు చెబుదాం" వెబ్సైట్ ద్వారా, 'జగనన్నకు చెబుదాం' లో 1902 నంబర్ కు ప్రజలు సమస్యలను తెలియ చేయడం జరుగుతోందన్నారు. ఈ సమస్యలను అన్నింటినీ గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలని, 1902 కు కాల్ చేసిన సమస్యలు సంబంధించిన శాఖల అధికారులకు పుష్ చేయబడతాయని, ఎప్పటి కప్పుడు ఈ లాగిన్స్ ఓపెన్ చేసుకుని సమస్యలను చూస్తూ ఉండాలని డిఆర్ఓ అన్నారు. సచివాలయాల స్థాయిలో ఇంకా ఈ సమస్యలను చూడడం లేదని, మండల స్పెషల్ ఆఫీసర్ లు, తహశీల్దార్లు, ఎంపిడివో లు, జడ్పీ సీఈవో లాగిన్ ఓపెన్ చేసి సమస్యలను చూసేలా సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలని

డి ర్ ఓ సూచించారు. వచ్చిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా గడువు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు రీ ఓపెన్ కాకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ నిర్వహించాలని అన్నారు.

మెరుగైన అర్జీల పరిష్కారం కొరకు జగనన్నకు చెపుదాం పై వర్క్ షాప్ త్వరలో నిర్వహించబడుతుందని కావున అన్ని శాఖల అధికారులు తమ శాఖ వివరాలు అన్నిటినీ సిద్ధం చేసి అందజేయాలని ఆదేశించారు.

అనంతరం ప్రజల దగ్గర నుండి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 144 విజ్ఞప్తులు అందాయి.

## పండుగలా విద్యాకానుక.. మేనమామగా సంతోషిస్తున్నా

కోట్ల వ్యయంతో విద్యాకానుక అందిస్తున్నాం. ప్రతీ విద్యార్థికి రూ. 2,600 విలువైన కిట్ పంపిణీ అందిస్తున్నామని తెలిపారు.

ప్రపంచాన్ని ఏలే పరిస్థితిలో మన విద్యార్థులు ఉండాలి. అందుకే టోఫెల్ పరీక్షలకు సిద్ధం చేసే కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. ఇందుకోసం అమెరికాకు చెందిన సంస్థతో ఒప్పందం చేసుకున్నాం. ఇంగ్లీష్ మాట్లాడడంలో మన విద్యార్థుల ప్రతిభ పెరుగుతుందన్నారు సీఎం జగన్.

## ప్రతిరోజు యోగ సాధనతో అనారోగ్య సమస్యలు దూరం

సభ్యులు, రామకృష్ణ మిషన్ యోగా సభ్యులు, మంగయ్య, పెంటకోట సుబ్రహ్మణ్యం, కోలపర్తి కన్నబాబు, బిఎస్ఎం కె జోగి నాయుడు, మల్ల నరసింగరావు, భీమర్శెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల చిన్న, అడారి వీరు నాయుడు, కొణతాల శివాజీ, ఏ రామకృష్ణ, కే వి వి సత్యనారాయణ, అడారి ప్రేమ్ కుమార్, డి శ్రీనివాసరావు, కొండూరు సత్యనారాయణ, గణేష్, గవరపాలెం యోగ సెంటర్ మహిళలు యోగ సభ్యులు రమణమ్మ, యోగ ప్రియులు పాల్గొన్నారు.

## ఎల్.వి. ప్రసాద్‌లో కంటి శుక్లాలు పట్ల ఉచిత అవగాహన కార్యక్రమం

పురోగతి ఉన్నప్పటికీ అనుభవాలురైన నేత్ర వైద్యులచే శుక్లాల శస్త్ర చికిత్స చేయించుకోవటం అత్యంత ముఖ్యం.

శుక్లాల అవగాహన సందర్భంగా ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, జి.ఎం.ఆర్. వరలక్ష్మి క్యాంపస్, కన్సల్టెంట్ డా.పంకజ్ పరశురాం దొంగ్రే మాట్లాడుతూ, చాల మంది శుక్లాలు తొలగించాలంటే అవి ముదరాలనే అపోహలో ఉంటారు కానీ అది నిజం కాదు. శుక్లాల శస్త్ర చికిత్స సురక్షితమైనది. చూపు తగ్గటం వలన దైనందిన జీవితానికి ఇబ్బందిగా ఉంటే ఈ శస్త్ర చికిత్స చేయించుకోవచ్చు అన్నారు. శుక్లాల శస్త్ర చికిత్సలో పురోగతి ఉన్నప్పటికీ, అనుభవమున్న వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్స నిర్వహణలో భద్రతా నిబంధనలు పాటించుట ముఖ్యం అన్నారు. అలాగే మీ ఆరోగ్య స్థితి, జీవన శైలి, వృత్తి, వ్యక్తిగత ప్రాధాన్యతలు ఆధారంగా తగిన లెన్స్ నిర్ణయిస్తారు.

శుక్లాల శస్త్ర చికిత్సలో ఫాకోఎమల్సిఫికేషన్, స్మాల్ ఇన్సిషన్ కాటరాక్ట్ సర్జరీ మరియు ఫెంటో సెకండ్లేజర్ కాటరాక్ట్ సర్జరీ అనే మూడు రకాల ప్రక్రియలను వినియోగిస్తారు. శుక్లాల శస్త్ర చికిత్స అనంతరం కనీసం 7 రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవటం అవసరం అని డా పంకజ్ పరశురాం వివరించారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 13-06-2023


## దేహం తండ్రి ప్రసాదం

'దేహం తండ్రి ప్రసాదం' అని వేదం స్పష్టంగా చెప్పింది.

'పురుషే హవా అయిమదితో గర్భో' అని మొదలయ్యే ఐతరేయ మంత్రం- శుక్రం రూపంలో, అంటే వీర్యంగా పురుషుడు స్త్రీ యందు ప్రవేశించడం వల్ల దేహధారణ జరుగుతుందని వివరించింది.

తండ్రి బింబం అయితే, తనయుడు ప్రతిబింబమని దీని అర్థం.

తండ్రి మాటను నిలబెట్టడం కోసం రాముడు చేసిన అపూర్వ త్యాగాన్ని రామాయణం విస్తారంగా చర్చించింది.

తండ్రి యయాతికి తన యౌవనాన్నే ధారపోసిన పూరుడి కథను భాగవతం వర్ణించి చెప్పింది.

తండ్రి కోసం భీషణ ప్రతిజ్ఞ చేసి చివరికంటా బ్రహ్మచర్యం పాటించిన భీష్మ పితామహుడి గాథను భారతం వివరించింది.

'పుత్ర శబ్దానికి-తన మంచి పనులతో ప్రీతి కలిగించేవాడు, పితృభక్తి గలవాడు మాత్రమే అర్హుడు' అని మన పెద్దలు నిర్వచించారు.

' భార్య, భర్త అనే రెండు తాళ్లు ముడివేస్తే, ఆ ముడి- సంతానం' అంటాడు భర్తృహరి. దాన్నే ' సుతాకారపు ముడి ' అని చెబుతారు.

అది పేగు బంధం. ఆ బంధం శిథిలమైతే బతుక్కి అర్థం ఉండదు.

వృద్ధులైన తల్లిదండ్రులను కావడిలో స్వయంగా మోస్తూ తీర్థయాత్రలకు తిప్పిన శ్రవణ కుమారుడు

అనుక్షణం తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాచుకున్న ప్రవరాఖ్యుడు

అమ్మ ఆర్యమాంబకు ఇచ్చిన మాట కోసం సన్యాస దీక్ష నుంచి దిగివచ్చి అమ్మకు అంత్యక్రియలు నిర్వహించిన శంకరులు

ఇలాంటివారే పుత్ర శబ్దానికి అర్హులు.

అంతేకాని- వృద్ధులైన అమ్మానాన్నలను సేవించడం కంటే, వృద్ధాశ్రమాల్లో పెట్టి పోషించడం సౌకర్యంగా ఉంటుందనుకునేవాళ్లు, పుత్రులు అనిపించుకోరు.

అమ్మను ఇంట్లో ఉంచుకుందాం దేనికైనా 'పని'కొస్తుందని, అమ్మానాన్నలను విడదీసేవారికి 'తల్లిదండ్రులు' అనే పదం గురించి బొత్తిగా తెలియదని అర్థం.

ఆ పదం సమాసరీత్యా ద్వంద్వమే కానీ, స్వభావరీత్యా ఏకవచనమే!

కాబట్టే విగ్రహవాక్యం-' తల్లియును తండ్రియును ' అంటూ ఏకవచనంలో చెప్పాలంది వ్యాకరణ శాస్త్రం . 'వారు ఇద్దరు కారు, ఒక్కరే' అనే భావనను మనలో పెంపొందించడానికే-భారతీయ తత్వచింతన అర్ధనారీశ్వర తత్వాన్ని ప్రతిపాదించింది.

కుటుంబ వ్యవస్థకు, గృహస్థధర్మ నిర్వహణకు ఆధారపీఠాలుగా నిలిచిన నాలుగు మూల స్తంభాల్లో ' మాతృదేవోభవ' 'పితృదేవోభవ 'లను మొదటి రెండుగా చెబుతారు.

వీటిలో అమ్మకు- పెరట్లో తులసి మొక్క గూట్లో కాంతులీనే ప్రమిద దీపం ప్రతీక!

ఇంటి వాకిటా వికాసాన్ని వెదజల్లే వీధిగడప దీపం నాన్నకు ప్రతీక!

"లోకంలో అమ్మలపై వచ్చినంత కవిత్వం నాన్నల గురించి రాకపోవడంలో విచిత్రం ఏమీ లేదు."

అమ్మ ప్రేమ పారదర్శకం, నాన్న ప్రేమ గుంభనం కావడమే దానికి కారణం. అమ్మది ఆప్తవాక్యం, నాన్నది గుప్తధనం!

అమ్మ ప్రేమలో వైశాల్యం ఎక్కువ. నాన్న ప్రేమకు లోతెక్కువ.

ఆత్మీయత, వాత్సల్యం వంటి విషయాల్లో ఇద్దరి స్వభావాలూ ఒక్కటే అయినా- నాన్న అంత తొందరగా బయటపడడు కాబట్టి, అమ్మతో ఉన్నంత చనువు నాన్నతో లేకపోవడం లోక సహజం!

అమ్మ జన్మదాత, నాన్న జీవనదాత. పిల్లలకు రక్షణ, పోషణ విషయంలో నాన్నే ఆలంబన.

శ్రమ విషయంలో కొడుకు తనకన్నా తక్కువ కష్టాలతో గట్టెక్కాలని, స్థాయి విషయంలో తనకన్నా చాలా ఎత్తుగా ఉండాలని తపన పడని తండ్రి ఉండడు. దానికోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడటం నాన్న లక్షణం !!

## బండిబాట దురాక్రమణపై రైతుల ఫిర్యాదు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నంలో 100 ఎకరాల సాగు భూములకు బండి వెళ్లే బండిబాటను కొందరు ఆక్రమించారని, ప్రశ్నిస్తే దాడికి ప్రయత్నిస్తున్నారని రైతులు సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి స్పందనలో ఫిర్యాదు చేశారు. నర్సీపట్నం రెవెన్యూ గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా గల సర్వే నెంబరు 219 1సి/4, 218, 220లలో గల సుమారు 50 ఎకరాలు రైతులకు బ్రిటిష్ వారి కాలం నుండి ఉమ్మడి బండిబాట లేదా రివాజు మార్గం కలదన్నారు. ఉమ్మడి బండి బాట ఆర్అండ్‌బి రోడ్డుకు కలుపబడి సదరు బాట ద్వారా పొలానికి కావలసిన ఎరువులు, ఫలసాయాలు మార్కెట్ తరలించుటకు, వ్యవసాయ ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు వెళ్లుటకు ఇంకా అనేక విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. అయితే ఇటీవల పొలాలను అనుకొని సుమారు 1.50 ఎకరాల భూమిని నర్సీపట్నం కొత్తవీధికి చెందిన రొంగలి అప్పారావు, రొంగలి రాజులు కొనుగోలు చేశారన్నారను. సదరు భూమిని చదును చేసే నెపంతో ఆయనకు దస్తావేజు ప్రకారం సంక్రమించిన భూమి కాకుండా తమ పొలాలకు వెళ్లే బండిబాటను కూడా బ్లేడ్ ట్రాక్టరుతో చదును చేసి తన భూమిలో కలిపేసుకున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మాపైకి నర్సీపట్నం కొత్తవీధికి చెందిన సుమారు 10 మంది రౌడీలతో తమపై దాడికి వచ్చి తమను జేసిబితో తొక్కించి అదే పొలంలో కప్పెట్టేస్తామని దౌర్జన్యంగా బెదిరిస్తున్నారన్నారు. కేవలం వ్యవసాయంపై ఆధారపడి బతికేవారమని, తమ పొలానికి ఎరువులు, పండిన పంట బయటకు తీసుకొనిపోయే ఉమ్మడి రివాజు మార్గంను ఆక్రమించడం వలన తాము చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. కావున ఉమ్మడి బండి బాటను ఆక్రమించిన రొంగలి అప్పారావు, రొంగలి రాజులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి నుండి మాకు రక్షణ కల్పించి తమ బండిబాటను తమకు అప్పగించి తిరిగి ఉపయోగంలోకి తెప్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాలం సత్యనారాయణ, నిద్దర రాజుబాబు, బేతాశ్రీ కోటి, దేవాడ సత్యనారాయణ, దేవాడ అర్జున, దేవాడ లక్ష్మణరావు, లాలం చిన అప్పారావు, నిద్దర రమణ, దొడ్డా వరలక్ష్మి, దొడ్డా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామపాదుకలకు ప్రత్యేక పూజలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామాయణ ప్రాంగణం రామనారాయణంలో అయోధ్య శ్రీరామ పాదుకలకు అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్షలు వేదమంత్రాల నడుమ పాదుకలకు పంచామృత అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ముందుగా ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పాదుకలను తలపై పెట్టుకుని సీతారాముల సన్నిధికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 8 కిలోల వెండితో పాదులకు రూపొందించారని,శృంగేరి జగద్గురువులు కొన్ని నెలలపాటు ఈ పాదుకలకు నిత్యపూజలు చేశారని మరియు 108 పుణ్య క్షేత్రాలలో పూజలు చేసిన అనంతరం అయోధ్య శ్రీ సీతారాముల ఆలయమునకు సమర్పించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్య ప్రతినిధి శ్రీనివాస శాస్త్రి, శృంగేరి పీఠంకు చెందిన శ్రీనివాసరావు ,ట్రస్ట్ సభ్యులు నాగరత్నం , సీతారామయ్య నీరజవల్లి, పద్మశ్రీ , రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌చే అంగన్వాడి భవనాల ప్రారంభం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలో రెండు అంగన్వాడి భవనాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం ప్రారంభించారు. చినసంపతిపురం గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన మంత్రి, ఆ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే వెంకుపాలెం గ్రామంలో 21.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ రైతులకు రాయితీపై అందజేస్తున్న విత్తనాలను మంత్రి అమర్నాథ్ పంపిణీ చేశారు.

## విద్యా కానుక కిట్లు పంపిణీ చేసిన పతివాడ వెంకటలక్ష్మి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10వ వార్డు తోటగరువు మండల ప్రాథమిక పాఠశాలకు, ఎస్ ఐ జి నగర్ ప్రాథమిక పాఠశాలకు, ఇందిరా నగర్ మండల ప్రాథమిక పాఠశాలలకు ఏపీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకట లక్ష్మి విద్యా కానుక కిట్లను సోమవారం ఆమె చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాఠశాలల విద్యార్థులకు వరుసగా నాలుగో సంవత్సరం విద్యా కానుక కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ బాగా చదువుకుని పాఠశాలకు వారి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు వైసిపి అధ్యక్షులు పతివాడ కనక రాజు, కె.ఆర్.వి. ప్రసాద్, పి శ్రీహరి రావు, సాయి, తోటగరువు పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు, వి. విశ్వనాథం, రామకృష్ణ , పాఠశాల చైర్మన్ ఎం.శ్రావణి, రాజు పాల్గున్నారు.

## విజయనగరాన్ని బాల కార్మిక రహిత జిల్లాగా చేస్తాం




**విజయనగరం:** ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం విజయవాడకి చెందిన క్రాఫ్ వారిచే రూపొందించ బడిన గోడ పత్రికను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు మరియు జిల్లాలో బాలలతో పనిచేస్తున్న అధికారులు మరియు సంస్థల చేతులు మీదుగా ఆవిష్కరించారు. తరువాత ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలల కోసం రూపొందించబడిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని, 2025 నాటికి పూర్తి స్థాయి లో బాల కార్మిక వ్యవస్థను అంతంచేసి రూపుమాపాలని కోరారు.ముఖ్య మంత్రి వర్యులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు యొక్క సేవలను వినియోగించుకోవాలని, పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.

రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత సమాజంగా నిర్మించాలంటే బాలలు పనికి కాకుండా పాఠశాలలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారి సూచనల మేరకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారు అన్ని జిల్లాల అధికారులు సమన్వయం తో ఈ నెల ఒకటవ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రణాళికాబద్ధంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని తెలిపారు.జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ లు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలని, పనిచేయాలని తెలిపారు.ఈ ర్యాలీలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి. హిమబిందు, సభ్యులు భవాని, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఏ టి శ్రీనివాసులు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బెండు వెంకటరావు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి అల్లు సత్యనారాయణ, నాగరాజు, సంధ్య, వెంకట రావు, న్యాయశాఖ, చైల్డ్ లైన్, ఎన్జీవో యూత్ క్లబ్, ఎస్బీసీసీ జిల్లా కో ఆర్డినేటర్ బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్



**విజయనగరం:** ప్రజల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే వినతుల పరిష్కారంలో సరైన రీతిలో చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించే ప్రభుత్వ శాఖల సిబ్బందికి ఛార్జ్‌మెమోలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులకు సరైన పరిష్కారం చూపకుండానే మూసివేయడం వల్ల ఆయా పిటిషనర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, తరచూ ఒకే సమస్యపై వినతులు పదే పదే అందిస్తున్నారని చెప్పారు. పిటిషనర్ కు సంతృప్తి కలిగించే విధంగా ఆయా ప్రభుత్వ శాఖలు చర్యలు చేపట్టిన తర్వాత మాత్రమే సంబంధిత చర్యలను ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేసి పరిష్కరించినట్టు చూపాలన్నారు. వినతుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయి ఆయా గ్రామాలు, వార్డుల్లో విచారణకు వెళ్లేటపుడు పిటిషన్ దారులకు సంబంధిత సమాచారం ఇవ్వాలన్నారు. విచారణ సందర్భంగా పిటిషన్ దారులు కూడా అందులో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలన్నారు. పిటిషన్‌దారు ఇచ్చిన వినతి పరిష్కారంకోసం ఆయా ప్రభుత్వ శాఖ చేపట్టిన చర్యలపై పూర్తి సమాచారం అందించడం ద్వారా వారిలో తన సమస్య పరిష్కారం అవుతుందన్న విశ్వాసం కల్పించాలన్నారు.

జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేకాధికారులు తమ మండలాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ శాఖల ద్వారా పిటిషన్లు పరిష్కరిస్తున్న తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతుల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. గత వారం రోజుల్లో పిటిషన్ దారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైన వినతుల పరిష్కారంపై స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మునిసిపల్, పంచాయతీరాజ్, పోలీసు, గృహనిర్మాణం, సాంఘిక సంక్షేమం, గనులు, ఉపాధిహామీ, వ్యవసాయం, జలవనరులు, సర్వే భూరికార్డులు, బి.సి.సంక్షేమం, జిల్లా ఆసుపత్రుల సేవలు, విద్యుత్ తదితర శాఖలకు అసంతృప్తి వ్యక్తమైన వినతులపై సమీక్షించారు. ఒక్కో వినతి వారీగా పరిష్కారానికి ఏ చర్యలు చేపట్టారు, దానిపై పిటిషన్ దారులు ఎందుకు అసంతృప్తి చెందారు అనే అంశాలపై ఆరా తీశారు.

ప్రజలు ఇచ్చే కొన్ని వినతులు పరిష్కరించేందుకు పలు శాఖల మధ్య సమన్వయం అవసరం వుంటుందని అటువంటి సమయంలో ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని వివిధ శాఖల సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపి ఆన్‌లైన్ కేస్ మేనేజ్‌మెంట్ విధానంలో ప్రభుత్వ శాఖలు దాఖలు చేయాల్సిన కౌంటర్లపై జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సమీక్షించారు.

జిల్లా కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, పద్మలీల, బి.సుదర్శన దొర తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా అధికారులంతా పాల్గొన్నారు.

**గ్రీవెన్స్ కు 217 వినతులు**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ కార్యక్రమానికి వివిధ వర్గాల నుంచి 217 వినతులు అందాయి. ఇందులో రెవిన్యూశాఖకు సంబంధించి 152, డి.ఆర్.డి.ఏ., మునిసిపల్ శాఖలకు 14 చొప్పున, గ్రామ, వార్డు సచివాలయాలు, డిపిఓకు 13 చొప్పున, హౌసింగ్‌కు 7, వైద్య ఆరోగ్యశాఖకు 3 వంతున వినతులు అందాయి.

# మీ గుండె ఆరోగ్యానికి ఉత్తమ ఆహారం

ప్రపంచవ్యాప్తంగా సంభవించే మరణాలకు గుండె సమస్యలు ప్రధాన కారణం. వాస్తవానికి, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఏడాదికి 17 మిలియన్ల కంటే ఎక్కువ మరణాలకు గుండె సమస్యలు కారణం అవుతాయి. చెడు ఆహారం అలవాట్లు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్ తాగడం, శారీరక శ్రమ లేకపోవడం, కాలుష్యం వంటి కారణల వల్ల గుండె సమస్యలు ఎక్కువ అవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. గుండె బలహీనపడితే.. కరోనరీ ఆర్టరీ డిసీజ్, అరిథ్మియా, గుండె కండరాల సమస్యలు, గుండె కవాట సమస్యలు వంటి వ్యాధుల ముప్పు పెరుగుతుంది. ప్లాంట్ బేస్డ్ డైట్ గుండె జబ్బులు ముప్పును తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణలు చెబుతున్నారు. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి.



**తాజా కూరగాయలు, ఆకుకూరలు..** తాజా కూరగాయలు, ఆకుకూరల్లో విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. కూరగాయల్లో యాంటీఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. కాలే, పాలకూర వంటి ఆకుకూరల్లో ఫైబర్ మెండుగా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో గుండె సమస్యల ముప్పు తగ్గుతుంది. పాలకూరలో నైట్రేట్లు లభిస్తాయి. వీటిని మన శరీరం నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుస్తుంది. ఇది రక్త ప్రసరణ సజావుగా సాగటానికి, హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి సహాయపడతాయి. దీంతో గుండె మీద ఒత్తిడి తగ్గుతుంది.

**బెర్రీస్..** బెర్రీస్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, విటమిన్లు, మినరల్స్ యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీల్లో ఆంథోసైనిన్‌లు ఉంటాయి. ఇది బెర్రీస్‌కు ప్రకాశవంతమైన రంగులను ఇచ్చే వర్ణద్రవ్యం. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఆంథోసైనిన్ శరీరంలో వాపు, మంటను తగ్గిస్తుంది. ఇన్ఫ్లమేషన్ కారణంగా గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. దీన్ని నివారించడానికి బెర్రీస్ తినడం మేలు. మీ గుండెను రక్షించుకోవడానికి రోజూవారీ ఆహారంలో బెర్రీస్ చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

**ఓట్స్..** ఓట్స్‌లో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఓట్స్‌లో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ ఉంటుంది, ఇది గట్‌లో మందపాటి జెల్ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది, కొలెస్ట్రాల్‌ను బంధించి శరీరం నుంచి తొలగిస్తుంది. . మీ ఆహారంలో వోట్స్‌ను చేర్చుకోవడం వల్ల గుండె జబ్బులకు ప్రధాన ప్రమాద కారకం అయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించవచ్చని సూచిస్తున్నారు.

**పప్పుధాన్యాలు, చిక్కుళ్లు:** శనగలు, కాయధాన్యాలు, బీన్స్, చిక్కుళ్లలో మొక్కల ఆధారిత ప్రోటీన్ అధికంగా ఉంటుంది. వీటిలో ఫైబర్ కూడా మెండుగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. బీన్స్‌లో మెగ్నీషియం పొటాషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. చిక్కుళ్లలోని ఫైబర్ కొలెస్ట్రాల్, అధిక బరువును నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె సమస్యల ముప్పు తగ్గుతుంది.

**అవకాడో..** అవోకాడోలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. అవకాడో తరచుగా తీసుకుంటే.. గుండె ప్రమాదాల ముప్పు తగ్గించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.

**తృణధాన్యాలు:** బ్రౌన్ రైస్, క్వినోవా, హోల్ వీట్ తృణధాన్యాలు ఫైబర్‌కు గొప్ప మూల. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా వీటిలో పుష్కలంగా ఉంటాయి. తృణధాన్యాల్లో కొవ్వులు కూడా తక్కువగా ఉంటాయి. ఇవి మీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# 'టీ' లతో మొటిమలు మాయం

అమ్మాయిలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్య మొటిమలు.. చర్మరంధ్రాలు మృతకణాలు, దుమ్ముతో మూసుకు పోవడం వల్ల వస్తుంటాయివి. నూనెలు ఎక్కువగా విడుదలవ్వడం వల్లా కూడా మొటిమలు వస్తుంటాయి. బ్యాక్టీరియా, హార్మోన్ అసమతుల్యత, కాలుష్యం, మాస్కులు, హెల్మెట్, కొన్ని రకాల ఔషధాలు వాడటం కూడా యాక్నేకు కారణమవుతాయి. మొటిమలు ముఖ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. మొటిమలను తగ్గించుకోవడానికి అమ్మాయిలు ఏవేవో క్రీమ్స్, ప్యాక్స్ వాడుతూ ఉంటారు. మొటిమలను దూరం చేయడానికి ఎక్స్‌టర్నల్ ట్రీట్మెంట్ మాత్రమే కాకుండా.. లోపలి నుంచి కూడా చికిత్స చేయాలని నిపుణులు చెబుతున్నారు. యాక్నె సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెర్బల్ టీలు సహాయపడతాయి. ఈ టీలు హార్మోన్ సమతుల్యతను మెరుగుపరచి, సెబమ్ స్రావాన్ని నియంత్రిస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను దూరం చేస్తాయి. ఈ టీల తరచుగా తాగితే.. మొటిమలు దూరమవ్వడమే కాదు.. మెరిసే చర్మం పొందవచ్చు.



**గ్రీన్ టీ, నిమ్మరసం..** గ్రీన్ టీ, నిమ్మరసం మొటిమల సమస్యకు చెక్ పెడతాయి. గ్రీన్ టీలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గ్రీన్ టీలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్స్‌ను దూరం చేస్తాయి . గ్రీన్ టీలోని కాటెచిన్‌లు, స్టెరాల్స్, ఫైటోన్యూట్రియెంట్స్, ఎసెన్షియల్ అమినో యాసిడ్స్. థినైన్, గ్లుటాలిక్ యాసిడ్, ట్రిప్టోఫాన్ యాక్నె ట్రీట్మెంట్‌కు సహాయపడతాయి. గ్రీన్ టీలోని పాలీఫెనాల్స్ చర్మంలో సెబమ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీంతో మొటిమలు రాకుండా నివారించవచ్చు.

**పుదీనా టీ..** పుదీనా యాంటీ ఆండ్రోజెనిక్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని ఆండ్రోజెన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆండ్రోజెన్ మొటిమలను కలిగించే.. సెబమ్ స్రావాన్ని పెంచుతుంది. పుదీనాలో లిమోనెన్, విటమిన్ సి వంటి టెర్పెన్‌లు కూడా ఉంటాయి, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. పుదీనాలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి, మొటిమలు నయం చేసే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. పుదీనా టీ.. మొటిమల వల్ల కలిగే నొప్పి, మంటను కూడా తగ్గిస్తుంది.

**ఎలా తీసుకోవాలి...** గుప్పెడు పుదీనా ఆకులను తీసుకుని కప్పు నీటిలో వేసి మరిగించి వడగట్టి తాగాలి. మీరు టేస్ట్ కోసం తేనె కలుపుకోవచ్చు. మొటిమలు లేకుండా స్పష్టమైన చర్మం కోసం రోజుకు ఒకటి లేదా రెండుసార్లు ఈ టీ తాగితే మంచిది.

**వేప టీ..** మొటిమలను ట్రీట్ చేయడానికి వేప ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వేపలో ఆస్ట్రింజెంట్ స్వాభావం ఉంటుంది. ఇది శరీరంలోని పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేస్తుంది. దీనిలో మొటిమల సమస్యకు చెక్ పెట్టే.. అజాడిరాక్టిన్, నింబోలిన్, క్వెర్సెటిన్ ఇతర క్రియశీల పదార్థాలు ఉంటాయి. వేపలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి మంటను నివారిస్తాయి. మొటిమలు, మచ్చలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నిరోధించడానికి వేప సహాయపడుతుంది. వేపాకు క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీ చర్మంపై పేరుకున్న మురికి, డెడ్ సెల్స్‌ను శుభ్రం చేస్తుంది.

**ఎలా తీసుకోవాలి..** ఒక గ్లాస్ నీటిలో రెబ్బ వేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించండి. ఆ తర్వాత వడపోసి.. గోరువెచ్చగా అయిన తర్వత 1 టీస్పూన్ తేనె మిక్స్ చేయండి. మొటిమలు తగ్గే వరకు ఈ టీ రోజూ తాగుతుండాలి. ఇలా చేస్తే మచ్చలు కూడా మాయం అవుతాయి.

**పసుపు టీ..** పసుపు చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీనిలో కర్కుమిన్‌కు యాంటీబ్యాక్టీరియలు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియలు గుణాలు ఉంటాయి. అందుకే, టర్మరిక్ ఎక్స్‌ట్రాక్ట్‌ను యాంటీ యాక్నే క్రీమ్‌లలో, ఆయింట్‌మెంట్లలో వాడుతూఉంటారు.

**ఎలా తయారు చేసుకోవాలి..**

ఒక గ్లాస్ నీటిలో.. చిటికెడు పసుపు వేసి 5 నిమిషాల పాటు మరిగించండి. టేస్ట్ కోసం దీనిలో తేనె యాడ్ చేసుకోండి. ఈ టీని ఉదయం పూట తాగితే.. మొటిమల సమస్య దూరం అవుతుంది.

# నువ్వుల నూనెతో ఆరోగ్యం



ప్రస్తుతం జీవనశైలి వల్ల చిన్న వయసులోనే గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో, నువ్వుల నూనె ఒక వరం అని నిరూపించవచ్చు. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి.

నువ్వుల నూనె ఆహారం రుచిని పెంచడమే కాకుండా మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె ఆరోగ్యం నుంచి మధుమేహం నియంత్రణ వరకు నువ్వుల నూనె ఎంతో మేలు చేస్తుంది. మీరు ప్రతిరోజూ నువ్వుల నూనెను వంట నూనెగా ఉపయోగిస్తే, అందులో ఉండే పోషకాలు గుండెను బలోపేతం చేస్తాయి. మంట నుండి మిమ్మల్ని రక్షిస్తాయి. ఇది సూర్య కిరణాల వల్ల చర్మం దెబ్బతినడానికి కూడా అనుమతించదు. నువ్వుల నూనెలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను కలిగి ఉంటాయి. నువ్వుల నూనె వల్ల కలిగే ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకోండి.

నువ్వుల నూనె గుండె ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు. ఒమేగా-3, ఒమేగా-6, ఒమేగా-9 కొవ్వు ఆమ్లాల సమతుల్య నిష్పత్తి ఈ నూనెలో ఉంటుంది. ఒమేగా-3, ఒమేగా-6 బహుళఅసంతృప్తమైనవి. అయితే, ఒమేగా-9 ఫ్యాటీ యాసిడ్ మోనోశాచురేటెడ్. అధ్యయనం ప్రకారం, మీరు ఈ ఆరోగ్యకరమైన కొవ్వులను మీ ఆహారంలో ఉంచుకుంటే, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, నువ్వుల నూనె ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**వాపును నివారిస్తుంది:** నువ్వుల నూనెను యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మెడిసిన్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది కీళ్ల నొప్పి, పంటి నొప్పి, కోతలు లేదా బహిష్టుకు ముందు తిమ్మిరి కోసం ఉపయోగిస్తారు. ఇది చాలా కాలంగా భారతీయ ఇళ్లలో ఉపయోగించబడుతోంది.

**మధుమేహం నియంత్రణలో..** నువ్వుల నూనె మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధం. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. పెద్దలు నువ్వుల నూనెను తీసుకుంటే, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్ A1C తగ్గుతుందని ఒక అధ్యయనంలో కనుగొనబడింది.

**ఒత్తిడి-నిరాశలో..** నేటి జీవనశైలి వల్ల డిప్రెషన్ సమస్య సర్వసాధారణమైపోతోంది. యువతలో మానసిక ఆరోగ్య సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అటువంటి పరిస్థితిలో, నువ్వుల నూనె చాలా ప్రభావవంతంగా ఉంటుంది. దీన్ని ఉపయోగించడం వల్ల ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇది ఒత్తిడి, డిప్రెషన్ నుండి బయటపడటానికి సహాయపడుతుంది.

**చర్మ సంరక్షణ కోసం :** చాలా మందికి సూర్యరశ్మి వల్ల చర్మం దెబ్బతింటుంది. ఈ పరిస్థితిలో నువ్వుల నూనె ప్రయోజనకరంగా ఉంటుంది. నువ్వుల నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు UV దెబ్బతినకుండా చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయని కొన్ని పరిశోధనలు కనుగొన్నాయి. ఈ నూనె UV కిరణాలను 30 శాతం వరకు నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మిగిలిన నూనెలు దీన్ని 20 శాతం వరకు మాత్రమే చేయగలవు.

# కీరదోస తినేటప్పుడు పొట్టు తీస్తున్నారా?

వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాలలో దోసకాయ ఒకటి. ఇది శరీరానికి అవసరమైన శక్తితో పాటు తక్షణ తాజాదనాన్ని ఇస్తుంది. దోసకాయను భోజనం, సలాడ్, ఊరగాయలా అనేక రకాలుగా తినవచ్చు. అయితే, చాలా మంది దోసకాయను పొట్టు తీసి తింటారు. కానీ అలా చేయడం చాలా పెద్ద పొరపాటు చేసినట్లేనని చెబుతున్నారు.

వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాలలో దోసకాయ ఒకటి. ఇది శరీరానికి అవసరమైన శక్తితో పాటు తక్షణ తాజాదనాన్ని ఇస్తుంది. దోసకాయను భోజనం, సలాడ్, ఊరగాయలా అనేక రకాలుగా తినవచ్చు. అయితే, చాలా మంది దోసకాయను పొట్టు తీసి తింటారు. కానీ అలా చేయడం చాలా పెద్ద పొరపాటు చేసినట్లేనని చెబుతున్నారు నిపుణులు. పొట్టు తీయకుండా దోసకాయ తినడం వలన పుష్కలంగా పోషకాలను పొందవచ్చు అని చెబుతున్నారు. దీని తొక్కలో విటమిన్ కె, విటమిన్ సి వంటి అనేక ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయని చెబుతారు.

అయితే, దోసకాయ తినడానికి ముందు దానిని తినే విధానం గురించి తెలుసుకోవాలి. ప్రస్తుత రోజుల్లో, ఇంట్లో పండించిన దోసకాయలు తినే వారి కంటే మార్కెట్ నుండి కొనుగోలు చేసేవారే ఎక్కువగా ఉన్నారు. అందుకే దోసకాయలను తినడానికి ముందు వాటిని బాగా కడగాలి. లేదంటే.. ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దోసకాయను వేడి నీటితో



కడిగిన తర్వాత తింటే.. దానిలోని సింథటిక్ వ్యాక్స్ దెబ్బతినకుండా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. దోసకాయలు విటమిన్లు సి, కె, పొటాషియం, మెగ్నీషియంతో సహా పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి డైటరీ ఫైబర్‌కు మంచి మూలం. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.

దోసకాయలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని సెల్ డ్యామేజ్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. దోసకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్ వంటి వివిధ పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దోసకాయలను సలాడ్, జ్యూస్ రూపంలో క్రమం తప్పకుండా తీసుకోవాలి. వేసవి కాలంలో ఇది మార్కెట్‌లో విరివిగా దొరుకుతుంది. ఈ సీజన్‌లో దీన్ని తగినంత పరిమాణంలో తీసుకోవాలి. దోసకాయను రోజూ తింటే శరీరంలో నీటి కొరత ఉండదు. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

# వైరల్ ఫీవర్, జలుబు, దగ్గు నుంచి మీరు కోలుకున్నారా ?



వ్యాధి నుంచి కోలుకున్న తర్వాత టూత్ బ్రష్ మార్చబడాలి. అది మిమ్మల్ని మళ్లీ వైరల్ ఇన్ఫెక్షన్ బాధితురాలిగా అనుమతించదు. అనారోగ్యం తర్వాత టూత్ బ్రష్ ఎందుకు మార్చాలో తెలుసుకుందాం.

కుటుంబంలోని వ్యక్తులు అనారోగ్యానికి గురవుతారు. ఇంట్లో ఏదైనా వ్యాధి ఉన్నప్పుడు.. పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని.. మీరు కోలుకున్న తర్వాత బెడ్‌షీట్ దిండు, ఇతర వస్తువులను శుభ్రం చేయాలి. ఇన్ఫెక్షన్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాధి సంక్రమణ ముగుస్తుంది.

ఈ మధ్యకాలంలో అంటు వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్, స్కిన్ ఇన్ఫెక్షన్ లేదా ఇతర ఇన్ఫెక్షియస్ బాక్టీరియా నుంచి ఎవరు అనారోగ్యానికి గురవుతున్నారో చూడండి. అనారోగ్యం సమయంలో రోగి పళ్లు తోముకుంటే నోటిలోని ఇన్ఫెక్షన్ బ్యాక్టీరియా టూత్ బ్రష్ కు అంటుకుందని వైద్యులు చెబుతున్నారు. దీని తర్వాత, రోగి కోలుకున్న తర్వాత కూడా అదే టూత్ బ్రష్‌ను ఉపయోగిస్తే ఆ టూత్ బ్రష్ ద్వారా ఇన్ఫెక్షియస్ బాక్టీరియా అతనిపై దాడి చేయవచ్చు.

**వైరల్ ఇన్ఫెక్షన్ తర్వాత టూత్ బ్రష్ మార్చండి:** ముఖ్యంగా ఫంగస్, వైరల్ వంటి వ్యాధి నుంచి కోలుకున్న తర్వాత టూత్ బ్రష్ మార్చుకోవడం చాలా ముఖ్యం. అంటే, ఇంట్లో ఎవరైనా వైరల్ ఇన్ఫెక్షన్, స్కిన్ ఇన్ఫెక్షన్, మరేదైనా ఇన్ఫెక్షన్ బారిన పడిన తర్వాత కోలుకుంటే.. అతను తన టూత్ బ్రష్‌ను మార్చుకోవాలి. మీ ఇంట్లోని వ్యక్తులు అదే వాష్‌రూమ్‌ని ఉపయోగిస్తుంటే.. మీ టూత్ బ్రష్‌ని మార్చడం తప్పనిసరి అవుతుంది. ఎందుకంటే ఇది ఇంట్లోని ఇతర సభ్యులకు కూడా ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది.

**పెరుగుతున్న కరోనా సమయంలో..** కరోనా నుంచి కోలుకున్న తర్వాత మీ టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, టవల్, పరిశుభ్రతకు సంబంధించిన అన్ని వస్తువులను మార్చాలి, లేకపోతే వాటి సహాయంతో కరోనా వంటి భయంకరమైన వైరస్ అని ఆరోగ్య నిపుణుడు అలాంటి హెచ్చరిక జారీ చేశారు. వ్యాప్తి చెందుతుంది. మళ్లీ దాడి చేయవచ్చు.

# అతి హాని- మితి హాయి



ఎండాకాలం కావడంతో ఎండలు మండిపోతున్నాయి. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగడం చాలా ముఖ్యం. వేడి నుంచి ఉపశమనం కోసం ఎక్కువ మంది నిమ్మరసం తాగుతుంటారు. వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరచడానికి నిమ్మరసం ఉత్తమం. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి బూస్ట్ ఇస్తాయి. కొంతమంది ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగుతుంటారు. ఇలా రోజూ తాగడం వల్ల టాక్సిన్స్‌ని తొలగించి శరీరం శుభ్రపడుతుంది. లెమన్ వాటర్ తాగడం చర్మ సంరక్షణకు కూడా మంచిది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే అమృతం కూడా అతిగా తాగితే విషంగా మారుతుందనే సామెత మేరకు.. లెమన్ వాటర్ ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని అంటున్నారు.

నిమ్మరసం నీరు జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీన్ని రోజూ ఖాళీ కడుపుతో కొద్దిగా తేనె కలిపి తాగొచ్చు. కానీ దీన్ని ఎక్కువగా తాగడం వల్ల రోజంతా పొట్ట లైనింగ్ చికాకు కలిగిస్తుంది. ఇది జీర్ణక్రియను కూడా నెమ్మదిస్తుంది. ఆ తరువాత గుండెల్లో మంట, కడుపు నొప్పి, వికారం, అపానవాయువుకు కారణమవుతుంది. నిమ్మకాయలో ఆమ్లత్వం ఎక్కువగా ఉండటం వల్ల అల్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. రోజూ లెమన్ వాటర్ తాగడం వల్ల టాక్సిన్స్ తొలగిపోయి శరీరం శుభ్రపడుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ ఇది అతి మూత్రవిసర్జనకు దారితీస్తుంది.. దీనివల్ల మూత్రపిండాలు ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్రవిసర్జన సమయంలో నీటితో పాటు ఎలక్ట్రోలైట్స్ శరీరం నుండి విసర్జించబడతాయి. ఇది అప్పుడు డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. దీంతో అలసట, పొడి పెదవులు, అధిక దాహం కూడా కలిగిస్తుంది.

నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల తీవ్రమైన తలనొప్పి , మైగ్రేన్‌లు వస్తాయి.

నిమ్మకాయ ఆమ్లంగా ఉంటుంది. కాబట్టి, నిమ్మకాయ నీటిని అధికంగా తీసుకోవడం వల్ల దంతక్షయం ఏర్పడుతుంది. ఇది దంతాల ఎనామిల్ కుళ్ళిపోవడానికి కూడా కారణమవుతుంది.

నిమ్మకాయను ఎక్కువగా ఉపయోగించడం వల్ల జుట్టు రాలిపోతుంది. దీంతో వెంట్రుకల కుదుళ్లు పొడిబారిపోతాయి. జుట్టు విరిగిపోయే అవకాశం కూడా ఉంది.

కొందరికి బుగ్గల లోపలి భాగంలో, నాలుక కింద పుండ్లు వస్తాయి. మీరు గమనించారా? నిమ్మరసం ఎక్కువగా తాగితే ఈ పుండ్లు రావడానికి కారణం అదే. నిమ్మరసం ఆమ్లంగా ఉంటుంది. కాబట్టి, దానిని ఎక్కువగా తాగడం వల్ల విటమిన్ లోపం, అల్సర్లు వస్తాయి. అల్సర్ ఉన్నవారు లెమన్ వాటర్ తీసుకోవడం తగ్గించాలి. లేని పక్షంలో వ్యాధి తీవ్రమవుతుంది.

# శరీర కదలికలను నాడీ వ్యవస్థ నియంత్రిస్తుంది

## అంతర్జాతీయ న్యూరోసర్జరీ నిపుణులు డాక్టర్ మళ్ల భాస్కరరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శరీరంలోని సిగ్నలింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలను నాడీ వ్యవస్థ నియంత్రిస్తుందని అంతర్జాతీయ న్యూరోసర్జరీ వైద్య నిపుణులు, కేంద్ర ప్రభుత్వ నిమ్‌హేన్స్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సస్-బెంగుళూరు) ఆసుపత్రి న్యూరోసర్జరీ విభాగం పూర్వపు ప్రధాన అధిపతి డాక్టర్ మళ్ల భాస్కరరావు తెలిపారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో 'నరాల వ్యాధుల నివారణ-చికిత్స' అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కొన్ని ఆరోగ్య పరిస్థితులు మెదడుకు సంచలనాన్ని కలిగించే నరాలను ప్రభావితం చేస్తాయన్నారు. మధుమేహం వల్ల 30 శాతం నరాల నొప్పులు వస్తాయన్నారు. నియంత్రించబడని రక్తంలో చక్కెర నరాలు దెబ్బతినడానికి (న్యూరోపతి) దారితీస్తాయని, దీనివల్ల తీవ్రమైన కండరాల నొప్పులు వస్తాయని ఆయన హెచ్చరించారు. నరాల సంబంధిత వ్యాధులు, రుగ్మతలకు సమగ్ర రోగ నిర్ధారణ, సంరక్షణ సౌకర్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. అవయవాలు సరిగ్గా పనిచేయడానికి ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థ అవసరమని, నెట్‌వర్క్‌లో ఎక్కువ నరాలకు నష్టం జరిగితే సంబంధిత పనితీరు దెబ్బతింటుందని స్పష్టం చేశారు. డయాబెటిక్ న్యూరోపతి, పోస్ట్-హెర్పెటిక్ న్యూరల్జియా, ఉల్నార్ నరాల పక్షవాతం, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్, పెరోనియల్ నరాల పక్షవాతం, బెల్ పక్షవాతం వ్యాధుల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 100కి పైగా వివిధ నరాలవ్యాధులు నిర్ధారణ చేయబడ్డాయని, కాలక్రమంలో మరిన్ని బయటపడవచ్చని ఆయన హెచ్చరించారు. రోగ నిర్ధారణకు నరాల బయాప్సీ చేయవచ్చన్నారు. అటానమిక్, ఇంద్రియ, మోటారు నాడులు ప్రాధాన్యతల గురించి ఆయన వివరించారు. నిరంతరం ఏదో ఒక పనిచేయాలి ... లేకుంటే మెదడులోని కణాలు చచ్చిపోయి మతిమరుపు వస్తుందన్నారు. అభివృద్ధి చెందిన నేపథ్యంలో రోబొటెక్ విధానం ద్వారా కూడా న్యూరో సర్జరీలు చేయడం సులభతరమైందన్నారు. మెదడుకు రక్తం సరఫరా సక్రమంగా జరగకపోతే పిట్స్ వ్యాధి, పక్షవాతం సోకుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏడు కోట్లమంది పక్షవాతంతో బాధపడుతుంటే ... అందులో రెండు కోట్లమంది భారతదేశంలో ఉన్నారని వెల్లడిరచారు. కాగా 60 నుంచి 70 శాతం మూర్ఛవ్యాధిని మందులతో తగ్గించవచ్చని భాస్కరరావు స్పష్టం చేశారు. మెదడు నిరంతరం చురుగ్గా పని చేయాలంటే రోజూ అరగంట నడవడం, సంగీతం వినడం, యోగా, ధ్యానం చేయడం, ఆహార నియమాలు పాటించడం చేయాలన్నారు. మానవ శరీరంలో కిడ్నీ, గుండె మొదలగు అన్ని భాగాలు మార్చవచ్చుగాని మెదడును మార్చడం వీలుకాదన్నారు. కాబట్టి మెదడు ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాల్సిన అవసరముందన్నారు. మెదడులో 86 బిలియన్‌ల న్యూరాన్‌లు పనిచేస్తాయన్నారు. వైద్య శాస్త్రంలో పెరిగిన సాంకేతిక సహాయంతో శస్త్ర చికిత్సలు చేయడం ప్రస్తుతం సులభతరమైందన్నారు. ఈ సందర్భంగా నరాల వ్యాధుల నివారణకు జాగ్రత్తలు, మందుల ద్వారా తగ్గని పిట్స్ వ్యాధి, మతిమరుపు, బ్రెయిన్ ట్యూమర్ (మెదడులో కణితులు), పక్షవాతం ఇంకా మెదడుకు సంబంధించిన వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన సమగ్రంగా వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ త్వరలో న్యూరోసర్జరీ, న్యూరాలజీ, మదుమేహం మొదలగు వ్యాధుల నివారణకు అవగాహన సదస్సులు, మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కేరీర్ గైడన్స్, పోటీ పరీక్షల శిక్షణా కేంద్రంగా తీర్చిదిదద్దబడిన శ్రీ గౌరీ గ్రంథాలయంలో విద్య, వైద్యం తాజా విషయాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.

ప్రముఖ వైద్యులు ఎంవీ.బెనర్జీ, బి.వి.ఎం. ప్రసాద్, కె.అచ్చన్ననాయుడు, శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ప్రొగ్రాం కన్వీనర్ మళ్ల బాపునాయుడు, కోశాధికారి బి.కృష్ణఅప్పారావు, గ్రంథాలయ సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గఅప్పారావు, కాండ్రేగుల పరమేశ్ జిల్లా నలుమూలల నుంచి వైద్యులు, అధికారులు, అనధికారులు పెద్ద సంఖ్యలో హాజర్యరు. సదస్సు అనంతరం డాక్టర్ మళ్ల భాస్కరరావును గ్రంథాలయం, పలు స్వచ్ఛంద సంస్థలు ఘనంగా పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమం అనంతరం న్యూరాలజీ రోగులను ఆదివారం తెల్లవారు 2 గంటల వరకు పరీక్షించారు, పలువురు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

# అక్టోబరు 17 నుంచి ఓటర్ల జాబితా సవరణ

## ఇప్పటికే ప్రారంభమైన ప్రీ రివిజన్ ప్రక్రియ



**విజయనగరం:** అక్టోబరు 17 నుంచి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముందస్తుగా ఇఆర్‌ఓలు, ఏఇఆర్‌ఓలు, బిఎల్‌ఓలకు శిక్షణా కార్యక్రమంతో, ఇప్పటికే జిల్లాలో ప్రీ రివిజన్ ప్రక్రియ శాఖాపరంగా ప్రారంభమయ్యిందని తెలిపారు. దీనిలో భాగంగా జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. అక్టోబరు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటనతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. జనవరి 01, 2024 నాటికి 18 ఏళ్లు నిండే వారందరికీ ఓటుహక్కు కల్పించడం జరుగుతుందని, దీనిపై విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని యువ ఓటర్లు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

**ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ షెడ్యూల్**

1.6.23 - 20.7.23 : ఇఆర్‌ఓలు, ఏఇఆర్‌ఓలు, బిఎల్‌ఓలకు శిక్షణా కార్యక్రమం,

21.7.23 - 21.8.23 : బిఎల్‌ఓల ఇంటింటి సర్వే,

22.8.23 - 29.9.23 : పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, రీ అరేంజ్‌మెంట్, రీకాస్టింగ్, ఫొటోల క్వాలిటీ పెంపు,

**తదితర కార్యాలయ అంతర్గత పనులు.**

30.9.23 - 16.10.23 : 1.1.24 నాటికి 18 ఏళ్ల నిండే ఓటర్లతో ముసాయిదా జాబితా తయారీ, వివిధ ఫార్మాట్ నమూనాలను రూపొందించడం, ప్రింటింగ్ తదితర కార్యాలయ అంతర్గత పనులు.

17.10.23 : ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటన.

17.10.23 - 30.11.23 : ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, విజ్ఞప్తుల స్వీకరణ. ఈ మధ్య కాలంలో రెండు ఆదివారాలు, రెండు శనివారాలు ప్రత్యేక ప్రచార కార్యక్రమం.

26.12.2023 : అభ్యంతరాలు, విజ్ఞప్తుల పరిశీలన.

01.01.2024 : ముసాయిదా ఓటర్ల జాబితా సవరణ, తనిఖీ ప్రక్రియ.

05.01.2024 : తుది ఓటర్ల జాబితా ప్రకటన.

# మహిళల టి20 కప్ విజేత విజయనగరం రాయల్స్

## వైజాగ్ డాల్ఫిన్స్ పై 6 వికెట్ల తేడాతో గెలుపు



**విజయనగరం:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల టి20 కప్ రెండో సీజన్ విజేతగా విజయనగరం రాయల్స్ జట్టు నిలిచింది. నగరం సమీపంలోని చింతలవలస వద్ద డా.పివిజి రాజు ఏసిఏ- నార్త్ జోన్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయనగరం రాయల్స్ జట్టు వైజాగ్ డాల్ఫిన్స్ జట్టుపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి మహిళల టి20 కప్‌ను కైవసం చేసుకుంది. జూన్ 4 నుంచి 11వ తేదీ వరకు జరిగిన మహిళల టి20 రెండో సీజన్ క్రికెట్ మ్యాచ్‌లు ఆదివారంతో ముగిశాయి.

ఫైనల్ మ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరు జట్ల సభ్యులను పరిచయం చేసుకొని క్రీడాకారులను అభినందించారు. మ్యాచ్ నిర్వహణకు స్పీకర్ సమక్షంలో టాస్ వేశారు. టాస్ గెలిచిన వైజాగ్ డాల్ఫిన్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి133 పరుగులు చేసింది. ఈ జట్టులోని హిమబిందు 44(44 బంతుల్లో) రంగలక్ష్మి పి 31(28 బంతుల్లో) చేశారు. విజయనగరం జట్టుకు చెందిన సరయూ 29 పరుగులిచ్చి 3 వికెట్లు తీసింది.

అనంతరం 134 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన విజయనగరం రాయల్స్ జట్టు 19.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. జట్టులో దేవిక 45(30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్‌లు), విన్ని సుజాన్ 29 (22 బంతుల్లో 5 బౌండరీలతో), పద్మజ 24 ( 25 బంతుల్లో 3 బౌండరీలతో) పరుగులు సాధించి జట్టును విజయ తీరాలకు చేర్చారు. వైజాగ్ డాల్ఫిన్స్ జట్టులో తమన్నా 37 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు.

విజేతలకు జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, మ్యారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఆంధ్ర మహిళల క్రికెట్ బ్రాండ్ అంబాసిడర్ రష్మి గౌతమ్, టోర్నమెంట్ స్పాన్సర్ చేసిన హానీ గ్రూప్ ఛైర్మన్ ఓబుల్ రెడ్డి తదితరులు ట్రోఫీ, నగదు బహుమతిని అందజేశారు. విజేతగా నిలిచిన విజయనగరం రాయల్స్ జట్టుకు రూ.6.00 లక్షలు, రన్నరప్‌గా నిలిచిన వైజాగ్ డాల్ఫిన్స్ జట్టుకు రూ.4.00 లక్షలు నగదు బహుమతి అందించారు.

ఈ ఫైనల్ మ్యాచ్‌లో స్వార్డ్ సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్‌గా విజయనగరం రాయల్స్ క్రీడాకారిణి విన్నీ సుజాన్, స్వార్డ్ సూపర్ బౌలర్ ఆఫ్ ది మ్యాచ్‌గా పి.సరయు, హానీ గ్రూప్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా విజయనగరం రాయల్స్ కు చెందిన కె.దేవిక ఎంపిక కాగా వారికి అతిథులు నగదు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నార్త్ జోన్ కమిటీ ఛైర్మన్ ఎం.వి.శివారెడ్డి, విజయనగరం జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తి రాజు, భారత మహిళల జట్టు మాజీ క్రీడాకారిణి ఎన్.గీత తదితరులు పాల్గొన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా క్రీడాస్ఫూర్తితో ఈ టోర్నమెంటులో పాల్గొన్న మహిళా క్రికెట్ క్రీడాకారిణులను అతిథులంతా అభినందించారు. ఈ క్రీడా మైదానంలో వరుసగా రెండో ఏడాది కూడా మహిళల టి20 కప్ విజయవంతంగా పూర్తికావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.

# అన్నీ దేశాలను వణికించేస్తున్న అల్ ఖైదా



తీవ్రవాదం..ఉగ్రవాదం పేరేదైనా ప్రపంచదేశాలను వణికించేస్తోంది. ఆసియాదేశంలోని ఆఫ్ఘనిస్థాన్ ప్రస్తుతం ఉగ్రవాదులను ఉత్పత్తిచేసే దేశంగా మారిపోయిందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఆఫ్ఘన్ నుండి అమెరికా సైన్యాలు వెళ్ళిపోయిన దగ్గర నుండి ఆ దేశంలో తీవ్రవాదులు ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారట. అల్ ఖైదా తాలిబాన్ దళాల నేతలంతా వచ్చి దేశంలోనే క్యాంపు వేసుకున్నారట. దేశంలోని యువత ముఖ్యంగా మహిళలతో పాటు చిన్న పిల్లల్ని టార్గెట్ చేసుకుంటున్నట్లు సమాచారం.

మహిళలు చిన్నపల్లలకు అల్ ఖైదా తాలిబన్లు తమ శిబిరాలకు తీసుకెళ్ళి ఉగ్రవాదంలో శిక్షణ ఇస్తున్నట్లు ఒక పరిశోధనలో తేలిందట. బాంబులు తయారుచేయటం-పేల్చటం వివిధ రకాల తుపాకులను తయారుచేయటంతో పాటు కాల్చటం రకరకాల పేలుడు పదార్ధాలను తయారుచేసి పేల్చటంలో అన్నీరకాల శిక్షణలు ఇస్తున్నట్లు చెప్పింది. ఆఫ్ఘన్లో ఉగ్రవాద తీవ్రవాద శిక్షణలు తీసుకోవటం ఇవ్వటం అన్నది కుటీరపరిశ్రమలాగ అయిపోయిందనే అనిపిస్తోంది.

ఇలాంటి శిక్షణ తీసుకుంటున్న వారిలో అత్యధికులను తాలిబన్లు అల్ ఖైదా నేతలు భారత్ కు వ్యతిరేకంగానే ఉపయోగిస్తున్నట్లు బయటపడిందని సమితి ఆందోళన వ్యక్తంచేసింది. వీళ్ళంతా పాకిస్ధాన్ మీదుగా లేదా బంగ్లాదేశ్ నేపాల్ శ్రీలంక ద్వారా ఇండియాలోకి వచ్చేస్తున్నారట.

ఇన్ని దేశాల్లోని సరిహద్దుల ద్వారా దేశంలోకి చొరబడుతున్న వీళ్ళని ఆపటం కష్టంగా ఉంది. ఎందుకంటే దేశాన్ని నాశనంచేయాలని చూస్తున్న ఉగ్రవాద తీవ్రవాద దళాలకు మనదేశంలోనే పూర్తి సహకారం ఇస్తున్న వాళ్ళున్నారు కాబట్టే. వెలుపల నుండి వచ్చే శత్రువులను ఎదుర్కోవటం చాలా సులభమే. కానీ దేశంలోనే ఉంటు బయటవాళ్ళకి సాయంచేస్తున్న వాళ్ళని పట్టుకోవటం అంత తేలిక్కాదు.

మనదేశంలో ఇపుడు జరుగుతున్నది ఇదే. అయితే ఈమధ్యనే తీవ్రవాదుల దృష్టి ఇండియా మీద నుండి కొద్దిగా పాకిస్ధాన్ మీదకు మళ్ళినట్లు కొన్ని ఘటనలు చెబుతున్నాయి. ఇండియా మీద కన్నేసిన తీవ్రవాదులు ఉగ్రవాదుల వల్ల ఆసియాలోని ఇతర దేశాలకు కూడా ప్రమాదకరమే అని సమితి పెద్దలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

ప్రపంచంలోని ఎక్కడెక్కడి తీవ్రవాద సంస్థలు ఇపుడు ఆఫ్ఘన్ను సురక్షిత స్థావరంగా ఎంచుకుంటున్నట్లు సమాచారం. అందుకనే ఆఫ్ఘన్లో నిరంతరం ఉగ్రవాద శిక్షణలు జరుగుతున్నాయి. మరి చివరకు ఏమి జరుగుతుందో ఏమో.

# హైదరాబాద్ లోనే పొల్యూషన్ ఎక్కువట!



హైదరాబాద్ రోజు రోజు కు కాలుష్యం పెరిగిపోతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో కాలుష్య తీవ్రత అధికంగా ఉన్న సిటీల జాబితా లో హైదరాబాదే టాప్ ప్లేస్ లో ఉందని తేలింది. గ్రీన్ పీస్ ఇండియా అనే పర్యావరణ స్వచ్ఛంద సంస్థ చేసిన తాజా అధ్యయనం లో ఈ విషయం బయట పడింది. దానికి సంబంధించిన రిపోర్టు ను ఆ సంస్థ శనివారం విడుదల చేయగా... దక్షిణాదిన బెంగళూరు చెన్నై కొచ్చి సిటీల తో పోలిస్తే హైదరాబాద్ లో పీఎం (పార్టిక్యులేట్ మ్యాటర్) 2.5 పీఎం10 కాలుష్య కారకాల స్థాయిలు అధికంగా ఉన్నట్టు తేలింది.

దేశం లోని11 సిటీల్లో కాలుష్య పరిస్థితి పై ఆ సంస్థ అధ్యాయనం చేసింది. ఈ ఏడాది మార్చిలో ఐక్యూ ఎయిర్ రిలీజ్ చేసిన వరల్డ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లోనూ హైదరాబాద్ లో పొల్యూషన్ తీవ్రంగా ఉన్నట్టు తేలింది. రెండు నివేదికల్లోనూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల కన్నా కాలుష్య కారకాలు ఎక్కువ గానే ఉంటున్నాయని తేలింది.

సిటీ లో ఏడాది పొడవునా వాయు కాలుష్యం ఉంటున్నదని నివేదిక తేలింది. 300 రోజుల పాటు అత్యంత హాని కరమైన పీఎం 2.5 కాలుష్య కారకాలు అధికంగా విడుదలవుతున్నాయి. ఒక్క క్యూ బిక్ మీటర్ గాలి లో 40.91 మైక్రోగ్రాముల మేర పీఎం 2.5 కాలుష్య కారకాలుంటున్నాయి. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రమాణాల కన్నా 8.2 రెట్లు అధికమని తేలింది.

హైదరాబాద్ తో పోలిస్తే ఇతర ప్రధాన దక్షిణాది సిటీ లైన బెంగళూరు చెన్నై కొచ్చిల్లో పొల్యూషన్ తక్కువ గానే రికార్డవుతున్నట్టు రిపోర్ట్ లో వెల్లడైంది. పీఎం 2.5 స్థాయిలు బెంగళూరు లో 29.01 మైక్రోగ్రాము లు కొచ్చి లో 24.11 మైక్రోగ్రాములు చెన్నై లో 23.81 మైక్రోగ్రాముల మేర ఉంటున్నది.

ఇటు పీఎం 10 స్థాయిలు కూడా ఆయా సిటీల్లో 55.14 మైక్రోగ్రాములు 37.99 మైక్రోగ్రాములు 45.9 మైక్రోగ్రాముల మేర గాలి లో ఉంటున్నట్టు తేలింది. డబ్ల్యూహెచ్వో నిర్దేశించిన ప్రమాణాల తో పోలిస్తే ఇవి ఎక్కువే అ యినా.. హైదరాబాద్తో పోలిస్తే ఈ దక్షిణాది సిటీల్లో పొల్యూషన్ తక్కువగానే ఉన్నట్టు రిపోర్ట్ లో తేలింది.

# శ్రీ జగన్నాధుని రథోత్సవానికి ఏర్పాట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి వారి రథోత్సవం ఏర్పాట్లను అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పర్యవేక్షించారు. అనంతరం గూడ్స్ రోడ్డు వద్ద గల ఇంద్రద్యుమ్న హాలు వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు . ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ శ్రీ స్వామివారి నవరాత్రి వేడుకలు తేదీ 19-06-2023 న రాత్రి గవరపాలెం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం నుండి ప్రారంభమవుతాయని అన్నారు. ఈ నవరాత్రి మహోత్సవాలు తేదీ 20-06-2023 న ఉదయం 10 గంటలకు స్వామివారిని రథోత్సవ%శీ% ప్రారంభమవుతుందని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ , పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి పాల్గొంటారని అన్నారు, ఈ ఊరేగింపు పురవీధుల గుండా అత్యంత వైభవంగా సాగి గూడ్స్ రోడ్డు వద్ద గల ఇంద్రద్యుమనాల్ హాలు వద్ద కు చేరుకుంటుంది అన్నారు. 20 మంగళవారం నుండి సోమవారం అక్కడ కొలువై ఉండి దశావతార అలంకరణలతో భక్తులకు దర్శనం ఇస్తారని అన్నారు. స్వామివారు 20వ తేదీన మత్స అవతారంలో 29వ తేదీన కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి అదే రోజు తిరుగు రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించబడునని అన్నారు. ఈ నవరాత్రులలో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లలను, త్రాగునీరును, ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలియజేశారు. 20వ తేదీన జరిగే స్వామివారి రథయాత్ర మహోత్సవానికి పుర ప్రజలు, భక్తులు యావన్మంది విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 81 ఇంచార్జ్ పీలా రాంబాబు, 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు, దేవాలయం ప్రధాన అర్చకులు బంకు పెళ్లి సత్తిబాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యల్లపు చంద్రమోహన్, దాడి ఈశ్వరరావు, శిల్ప శెట్టి బాబి, దొడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ... పైలా



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు సోమవారం పాల్గొని కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ప్రప్రథమంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు అమ్మఒడి,నాడు-నేడు ,జగనన్న గోరుముద్ద,వసతి దీవెన తదితర పథకాల ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు, అందులో భాగంగానే విద్యార్థుల కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం లిజగనన్న విద్య కానుకలి.అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగివున్న లారీని ఢీకొట్టిన కారు.. ఆరుగురు దుర్మరణం

తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. రాజమహేంద్రవరంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన 8 మంది హైదరాబాద్ నుంచి కారులో సొంతూరికి బయలుదేరారు. ఈ క్రమంలో కారు జిల్లాలోని నల్లజర్ల మండలం అనంతపల్లి శివారుకు చేరుకున్న తర్వాత అదుపుతప్పి ఆగివున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులోని ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు, చిన్నారి కూడా ఉన్నారు. గాయపడిన ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు గ్రంథాలయ సంస్థలో సత్కారాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా గ్రంథాలయం ఆధ్వర్యంలో 10వ తరగతి లో ఎక్కువ మార్కులతో పాస్ అయిన వివేకానంద సంస్థ విద్యార్థులు( సత్య శ్రీ స్టడీ సర్కిల్ సి వాసు గారు శిక్షణ పొందిన విద్యార్థులు) నందిని ధనలక్ష్మి అన్నపూర్ణలకు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్పర్సన్ రమాదేవి గ్రంథాలయం కార్యదర్శి వెంకట్రావు రాష్ట్ర వైయస్సార్ సిపి అధికారి ప్రతినిధి రాజీవ్ గాంధీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించడం జరిగింది మరియు భగవద్గీత పారాయణం చేసిన సంస్థ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది నిరంతరం వివేకానంద సంస్థకు సేవలందిస్తున్న అధ్యక్షులు ఎస్ అప్పారావుని జిల్లా గ్రంథాలయం సంస్థ వారు ఘనంగా సత్కరించడం జరిగింది.

## స్వచ్ఛ సర్వేక్షణ్-2023 లో ప్రథమ స్థానమే లక్ష్యం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో ప్రథమ స్థానమే లక్ష్యంగా నగర ప్రజల సహకారంతో సాధిస్తామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుండి సబ్మేరియన్ వరకు 1కె వాక్ జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో దేశములోనే విశాఖ నాలుగవ స్థానం సాధించిందని, అలాగే ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చి విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం అడిగిన ప్రశ్నలకు ప్రజలు ఫీడ్ బ్యాక్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే నగర స్వచ్ఛతకు జివిఎంసి యంత్రాంగం ఎంతో కృషి చేస్తుందని అలాగే స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్లో మంచి ర్యాంకకు కృషి చేయాలన్నారు. విశాఖ నగరాన్ని పరిశుభ్రత నగరంగా తీర్చిదిద్దేందుకు "ఇకో-వైజాగ్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రజల అవగాహన కొరకు 1కె వాక్ ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నగరంలో పూర్తిగా నిషేధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్లాస్టిక్ నిషేధంపై ఆదేశాలిచ్చారని, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు ప్రజలందరికీ వివరించి ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులైన క్లాత్ బ్యాగులను ఉపయోగించే విధంగా ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు.

## సిద్ధమైన అల్లూరి స్మృతివనం

### జులై 4 న ప్రారంభోత్సవం

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం లోలి భాగంగా...గత సంవత్సరం జులై 4 న శ్రీ అల్లూరి సీతారామ రాజు గారి 125వ జయంతి ఉత్సవాలను ఒక సంవత్సరం పాటూ జరపాలని... సంవత్సరం పాటూ జరగబోయే ఉత్సవాలకు లిప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు భీమవరం లో కాంస్య విగ్రహావిష్కరణ తో 125వ జయంతి సంబరాలకు శ్రీకారం చుట్టారు.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు, గవర్నర్, కిషన్ రెడ్డి గారు, చిరంజీవి తదితరులు పాల్గొని లిశ్రీ అల్లూరికి ఘన నివాళి అర్పించడం తెలిసిందే. ఈ ప్రోగ్రాం తరువాత గూగుల్ లో అల్లూరి ట్రేండింగ్ అవడం కూడా తెలిసిందే...లిమూడు రోజులు అల్లూరి సెర్చ్ లో టాప్ 5 లో నిలిచారు.

గత సంవత్సర కాలం రాజకీయాలకు అతీతంగా అటు కేంద్ర ఇటు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో... లిఅల్లూరి జయంతి కార్యక్రమాలు చేసుకుంటూ... 125 వ జయంతి భీమవరం లో ఎంత ఘనంగా ప్రారంభించామో అంతే ఘనంగా ముగించాలని భావించి గత 6 నెలలుగా కేంద్ర మంత్రి వర్యులు శ్రీ కిషన్ రెడ్డి సహకారంతో, మన పెద్దల ఆశీర్వాదంతో... రాష్ట్రపతి ప్రోగ్రాం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ముగింపు సంబరాలకు రాష్ట్రపతి గారు ముఖ్య అతిథి గా విచ్చేయనున్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి కే సి ఆర్ గారు, గవర్నర్ శ్రీమతి తమిళిసై గారు మరియు శ్రీ కిషన్ రెడ్డి గారు మరియు కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అతిరథ మహారథుల సమక్షంలో లిగచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో రంగ రంగ వైభవం గా జరపాలని నిర్ణయించారు.

ఇప్పటికే రాష్ట్రపతి భవన్ నుంచి అధికార సమాచారం కూడా అందింది. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహిస్తారు.

మరోప్రక్క...ఇప్పటికే భీమవరంలో అల్లూరి సీతారామ రాజు స్మృతివనం పనులు పూర్తి కావచ్చాయి. గతవారం మ్యూజికల్ ఫౌంటెన్ కూడా మొదటి ట్రయల్ 50% లోడ్ తో చేశి...ఇంకో వారం పది రోజుల్లో పూర్తి స్థాయి లోడ్ తో టెస్ట్ చేసి పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తాము...స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గారిని కలిసి వారికి అప్డేట్ చేసాము.

అలాగే అల్లూరి పార్కుని రాష్ట్రపతి గారి చేతులమీదుగా వర్చ్యువల్గా ప్రారంభం చేసేట్టుగా ప్రయత్నం చేస్తున్నామని మేడం చేతుల మీదుగా జాతికి అంకితం చేయాలని భావిస్తున్నాము. అదే జరిగితే... లిప్రధాని విగ్రహావిష్కరణ, రాష్ట్రపతి స్మృతివనం ప్రారంభం చేయడం...భారత దేశ చరిత్రలో భీమవరం ప్రత్యేక స్థానం పొందుతుంది.లి త్వరలో పూర్తి వివరాలు తెలియచేస్తాము.

అలాగే వచ్చే అల్లూరి జయంతి నుండి స్మృతివనం సందర్శకులకు పూర్తి అందుబాటులో ఉంటుందని... లిసాయంత్రం 7 గంటలకు ప్రతిరోజూ మ్యూజికల్ ఫౌంటెన్ షో ఉంటుందని...స్థానిక ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన అనుభూతి పొందవచ్చుని మా నమ్మకం.

అల్లూరి 125 వ జయంతి ప్రారంభ...ముగింపు ఉత్సవాలకు భారత రాజ్యాంగంలోని ఇద్దరు ఉన్నతమైన పదవులలో ఉన్న మహోన్నతమైన వ్యక్తుల చేతుల మీదుగా జరగడం అటు కేంద్ర ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా సహకరించడం... కులమతాలకు అతీతంగా ప్రజలు స్పందించడం అత్యత్భుతం...

అల్లూరి సీతారామ రాజు గారి చరిత్ర ప్రతి భారతీయుడి ఇంటిలో... కాదు గుండెల్లో ఉండేలా ప్రయత్నం చేద్దాము.

# నర్సీపట్నంలో మొబైల్ అన్నా క్యాంటీన్ ప్రారంభించిన మాజీ మంత్రి అయ్యన్న



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం మున్సిపాలిటీలోని ఏరియా ఆసుపత్రి వద్ద సోమవరం మాజీ మంత్రి, టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా మొబైల్ అన్నా క్యాంటీన్ను ప్రారంభించారు. అనంతరం అయ్యన్న అన్న క్యాంటీన్ నందు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేద ప్రజల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. జగన్ అన్నా క్యాంటీన్ల మొత్తాన్ని మూసేసినా, అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది అన్న స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడం కోసం అన్నా క్యాంటిన్ ప్రారంభించామన్నారు. లక్షలాదిమంది పేదల ఆకలితీర్చిన అన్నా క్యాంటీన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభిస్తామన్నారు. ఈ క్యాంటీన్ నందు 2 రూపాయలకే భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను అవస్థల పాలు చేసి, అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ప్రస్తుత పాలన పోయి తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయమన్నారు. ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చాక ఎన్నో సంస్కరణలు తెచ్చారని, పేదవాడి ఆకలి తీర్చారని, అందరిలో రాజకీయ చైతన్యం తెచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారని ఆయన వివరించారు. అందుకే ఆయన మహానుభావుడు అయ్యాడని, మహానుభావుడు అవ్వాలంటే మహోన్నత వ్యక్తిత్వం, ఆదర్శం వంటి మంచి లక్షణాలు ఉండాలన్నారు. అన్ని వ్యవస్థలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, లక్షల కోట్ల భక్షకుడు, రావణపాలన అన్నట్లుగా ఉందని ఆయనన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేసారని, ఇప్పుడు కూలిపోయే దశకు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు లేవని,



నిరుద్యోగం పెరిగిందని, అదే సమయంలో దేశంలోనే నెంబర్ వన్గా గంజాయి, డ్రగ్స్లో మన రాష్ట్రాన్ని నిలబెట్టారని ఆరోపించారు. రైల్వే జోన్ అన్నారు, ప్రత్యేక హోదా అన్నారు వాటిని ఎందుకు గాలికి వదిలేశారని ఆయన ప్రశ్నించారు. దొరికిందల్లా దోచుకుని పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. అందుకే మళ్ళీ తెలుగుదేశం పూర్వవైభవం సంతరించుకుని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి-బిజెపిలది ప్రభుత్వాల మధ్య బంధమే!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసిపి, బిజెపిలది ప్రభుత్వాల మధ్య బంధం మాత్రమేనని, వారు మాకు ఏ విధమైన గౌరవం ఇస్తారో... మేము కూడా అదే మాదిరి గౌరవం ఇస్తాం.. మేం పొత్తుల కోసం ఎవరి కాళ్లు పట్టుకో%శీ%... అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా విశాఖ నగరంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపైన, అదేవిధంగా వైసీపీ నాయకుల పైన చేసిన విమర్శలపై అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమిత్ షా, నడ్డా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద, పార్టీ నేతల పైన విమర్శలు చేస్తుంటే తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎల్లో మీడియా సంబరాలు చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తారా? లేదా? అని తాము అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక ఈ విమర్శలను వినియోగించుకోవాలని తెలుగుదేశం పార్టీ చూస్తోందని అన్నారు. సంక్షేమ పథకాలకు నిధులు తాము పంపిస్తుంటే, ఫోటోలు వీళ్ళు పెట్టుకుంటున్నారని, రాష్ట్రాన్ని వైసీపీ నాయకులు దోచేస్తున్నారని, విశాఖలో సంఘవిద్రోక శక్తులు ఉన్నాయని బిజెపి అగ్ర నాయకులు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నానని అమర్నాథ్ చెప్పారు. మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అమిత్ షా విశాఖ వచ్చి స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడుతారు అనుకున్నామని, ప్లాంటు ప్రైవేటీకరణను నిలిపివేస్తూ అమిత్ షా ఏదైనా ప్రకటన చేస్తారని ఈ ప్రాంత ప్రజలందరూ ఎదురు చూశారని అయితే ఆయన ఇక్కడ ప్రజల ఆశలపై నీళ్లు చల్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాంటును అమ్మకానికి పెట్టిన మీరు, తమపై విమర్శలు చేయడం సరికాదని అమర్నాథ్ హితవు పలికారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా ఉందంటూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై అమర్నాథ్ స్పందిస్తూ గడిచిన నాలుగు సంవత్సరాలలో ఇసుక ద్వారా నాలుగు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్జించిందని తెలియజేశారు.

మరో సంవత్సర కాలంలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఏపీలో సభలు నిర్వహిస్తూ, తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఎంతో కొంత మైలేజ్ వస్తుందన్న ధ్యాసలో బిజెపి అధినాయకులు ఉన్నట్లు అర్థమవుతుందని, వారి పాచికలు ఈ రాష్ట్రంలో పారబోవని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఏపీలో మనుగడ కోసం బిజెపి చేస్తున్న ప్రయత్నాలన్నీ వృథా అవుతాయని ఆయన అన్నారు. బిజెపి, వైసీపీల మధ్య అంతర్గత ఒప్పందాలు ఉన్నాయన్న ప్రచారానికి జగన్మోహన్ రెడ్డి విశాఖలోని ప్రధాని మోడీ సభలోనే ఒక స్పష్టత ఇచ్చారని అమర్నాథ్ గుర్తు చేశారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని నిరూపించగలరా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి ప్రభుత్వం పెన్షన్ ఇస్తుంటే, ఇందులో గోరంత మాత్రమే కేంద్ర



ప్రభుత్వ వాటా ఉందని విషయాన్ని అమర్నాథ్ లెక్కలతో సహా స్పష్టం చేశారు. 2021-22 సంవత్సరంలో మధ్యాహ్న భోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఇందులో కేవలం 400 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది అన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని కోటి 50 లక్షల మందికి బియ్యం అందిస్తుంటే 90 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వం, 60 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం బియ్యాన్ని అందిస్తోందని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఏ విధంగా నిధులు మంజూరు చేస్తుందో మన రాష్ట్రానికి కూడా అదే విధంగా నిధులు కేటాయిస్తోంది తప్ప, ఈ రాష్ట్ర ప్రజలపై కేంద్రం ప్రత్యేక ప్రేమను చూపడం లేదని అమర్నాథ్ అన్నారు. కేంద్ర%శీ% నిర్లక్ష్యం వల్ల రైల్వే జోన్, ప్రత్యేక హోదా, పోలవరం, స్టీల్ ప్లాంట్ విషయాలలో రాష్ట్ర ప్రజలు మోసపోయారని మంత్రి అమర్నాథ్ అన్నారు.రాష్ట్ర విభజన సమయంలో వెనకబడిన ప్రాంతాలకు ఇస్తామన్న 350 కోట్ల రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా ఈ రాష్ట్రానికి ఏం చేశారో ఏం చేయబోతున్నారో చెప్పాలి తప్ప, మా పార్టీని తిడితే, వారి పరపతి పెరగదు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అమర్నాథ్ హితవు పలికారు

**టీ బీజేపీ నేతలు ఇచ్చిన స్క్రిప్ట్ చదివిన అమిత్ షా**

అమిత్ షా విశాఖ సభలో ఆయన చుట్టూ కూర్చున్న వారంతా టీ బిజెపి నాయకులు మాత్రమేనని, వారు ఇచ్చిన స్క్రిప్టును అమిత్ షా చదివి వినిపించారని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం, బిజెపి పొత్తుతో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు లబ్ధిదారులకు డబ్బులు అందలేదని, సంక్షేమ పథకాలలో ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులు ఖాతాలోకి చేర్చుతున్న ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిది అని ఆయన అన్నారు. ఇది బిజెపి నాయకులు కనిపించలేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతిలో జరిగిన స్కాముల గురించి చెప్పాలని చెప్పాలని అమిత్ షాకు అనిపించలేదా? అని ఆయన ప్రశ్నించారు. తిరుపతిలో అమిత్ షాపై రాళ్లు వేయించిన చంద్రబాబు ను అక్కున చేర్చుకోవాలని అనిపిస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. సొంతంగా పోటీ చేసే బలం లేక చంద్రబాబు నాయుడు పలు పార్టీల పొత్తును కోరుకుంటున్నాడని, ఒడిస్సా రైలు ప్రమాద ఘటన సమయంలో దేశమంతా శోకసముద్రంలో మునిగి ఉంటే, పొత్తు కోసం చంద్రబాబు అమిత్ షా, నడ్డాలను కలవడం ఎంతవరకు సమంజసమని అమర్నాథ్ ప్రశ్నించారు.

# రాష్ట్రంలో 50వేలకు పైగా ఉపాధ్యాయ బదిలీలు!



అమరావతి : కొత్త విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ముందే చెప్పినట్లుగా సమర్థంగా చేపట్టింది. గతంలో మాదిరిగా ఎక్కడా గందరగోళం, గొడవలు లేకుండా, అక్షరాల 50 వేల మంది పైచిలుకు టీచర్ల బదిలీల ప్రక్రియను ప్రారంభించింది. రకరకాల కారణాలతో అయిదారేళ్లుగా ఆగిపోయిన ఈ బదిలీల కౌన్సెలింగ్ 15 రోజుల్లో పూర్తిచేసి, కొత్త స్కూళ్లలో కొత్త టీచర్లను బదిలీ చేసింది. గతంలో అర్థరాత్రి వరకు సాగే బదిలీ ప్రక్రియలో ఎంతో గందరగోళం నెలకొనేది.


కానీ, ఈసారి టెక్నాలజీని ఉపయోగించి చేపట్టిన ఈ ప్రక్రియతో ఇంటి నుంచి లేదా ఇంటర్నెట్ పాయింట్ నుంచి బదిలీ ధ్రువపత్రం తీసుకుని కొత్త స్కూల్లో చేరుతున్నారని, వేలాది టీచర్ల ముఖాల్లో కొత్త ఆనందం కనిపిస్తోందని ఉపాధ్యాయ సంఘా లు తెలిపాయి. 45వేల ప్రభుత్వ స్కూళ్లలోని 41 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వేసవి సెలవుల్లో, ఎక్కడి వారు అక్కడే ఉంటూ, ఎవరి ప్రయాణాలు వాయిదా వేసుకోవాల్సిన అవసరం లేకుండా పకడ్బందీగా నిర్వహించిన చారిత్రాత్మక కౌన్సిలింగ్ అని పేర్కొంటూ ప్రభుత్వాన్ని, పాఠశాల విద్యాశాఖకు ఆయా సంఘాలు కితాబిచ్చాయి.

ఇంత ప్రశాంతంగా ఎప్పుడూ లేదు

సంఘాల మధ్య తరచూ చోటుచేసుకునే ఆధిపత్య ధోరణుల నేపథ్యంలో.. 'అర్ధరాత్రుళ్లు ఆగిపోయే కౌ న్సెలింగ్ లేదు. ఎక్కడా డీఈఓ కార్యాలుయయాల ముందు ఉపాధ్యాయుల పడిగాపులు లేవు.. ఆమ్యామ్యా లు ఇస్తేనే ఆర్డర్లు ఇస్తామనే వేధింపుల్లేవు.. ఇంట్లో ఉండి దరఖాస్తు చేసుకుని, ఇంట్లో నుంచే బదిలీ ఆర్డర్ పుచ్చుకుని, కొత్త స్కూళ్లల్లో చేరిన వేలాది ఉపాధ్యాయులందరూ టెక్నాలజీకి మనసులోనే నమస్కరిస్తున్నారు. ఇంత ప్రశాంతంగా జరిగిన దాఖలాలు లేవు. ఈ ఘనత మన పాఠశాల విద్యాశాఖదే. బదిలీల ప్రక్రియను అద్భుతంగా నిర్వహించిన ప్ర భుత్వం.. ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థుల విద్యా ప్రయోజనాలకు కట్టుబడి ఉందన్న సంకేతాన్ని పంపించింది' అంటూ డెమొక్రటిక్ పీఆర్టీయూ ఏపీ టీచర్లు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ఘనంగా శ్రీ శ్రీ. ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట





**పరవాడ,(విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం మరియు ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో హనుమాన్ నగర్ ,సమ్మంగిపాలెం ,జాలారిపేట, మంగప్పగారిఊరు, కోరంగిపాలెం పంచ గ్రామాలు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు పాల్గొని అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా ఆవిష్కరణ దర్శనం చేసుకున్నారు. వీరితోపాటు రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు దర్శనం చేసుకున్నాను. మధ్యాహ్నం ఆలయ వద్ద భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో తిక్కవానిపాలెం గ్రామ సర్పంచ్ చేపల మసేను , వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న వార్డ్ మెంబర్ ఒలిశెట్టి పొల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో స్పందనకు 129 అర్జీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన జగన్ అన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి 129 ఫిర్యాదులు అందాయి. జాయింట్ కలెక్టర్ జాహ్నవి ,డిఆర్ఓ వెంకటరమణ ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో పర్యటించిన కేంద్రమంత్రి మురళీధరన్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతోపాటు సమాజంలోని పేదలు, వెనుకబడిన తరగతులు, కార్మికులు ఇలా వివిధ వర్గాలకు లబ్ధి చేకూర్చేందుకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాలు, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. కేంద్ర మంత్రి మురళీధరన్ సోమవారం కాకినాడ జిల్లాలో పర్యటించి.. కేంద్ర ప్రభుత్వం సహాయంతో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. తొలుత పిఠాపురం మండలం, ఫక్రుద్దీన్ పాలెంలో మిషన్ అమృత్ సరోవర్ కింద అభివృద్ధి చేసేందుకు ఎంపికైన పాపిడి దొడ్డి చెరువును సందర్శించారు. 70 ఎకరాల మేర ఉన్న చెరువులో తొలిదశలో 10 ఎకరాల చెరువులో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి మురళీధరన్.. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని పెనుమర్తిలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలను పరిశీలించారు. అనుబంధ పోషకాహారం, వ్యాధినిరోధక టీకాలు, పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్య పరీక్షలు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) అమలు తదితరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సామూహిక అన్నప్రాశన, సీమంతం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారులకు పోషకాహార కిట్లను అందించారు. కాకినాడ అర్బన్ పరిధిలోని సాంబమూర్తినగర్లో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని కేంద్ర మంత్రి మురళీధరన్.. కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు.



గంగనాపల్లిలో కేంద్ర మంత్రి పర్యటన:- కేంద్ర మంత్రి మురళీధరన్.. కాకినాడ ఎంపీ వంగా గీతతో కలిసి కాకినాడ గ్రామీణంలోని గంగనాపల్లిలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సమగ్ర మాతృ ఆరోగ్య సంరక్షణ సేవలు, సమగ్ర నవజాత, శిశు ఆరోగ్య సంరక్షణ సేవలు, పునరుత్పత్తి ఆరోగ్య సేవలు, అంటు వ్యాధుల నియంత్రణ, నివారణ, ఆరోగ్య సేవల వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. ఓపీడీ, టెలీకన్సల్టింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గంగనాపల్లి రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయాలను కేంద్ర మంత్రి సందర్శించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలవుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థల గురించి, వాటి ద్వారా ప్రజలకు అత్యంత పారదర్శకంగా, అవినీతి రహితంగా అందుతున్న సేవల గురించి ఎంపీ వంగా గీత, జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ వివరించారు.

కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా కేంద్ర మంత్రి ముళీధరన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ 75 ఏళ్ల భారత స్వాతంత్ర వేడుకల ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల సందర్భంగా ప్రతి జిల్లాలో 75 చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎఫ్కె పాలెం చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ అభివృద్ధి పనుల వల్ల 600 రైతు కుటుంబాలకు మేలు జరుగుతుందని, దాదాపు 500 ఎకరాల సాగుకు వీలవుతుందన్నారు. వరితో పాటు పప్పు ధాన్యాలు పండించేందుకు వీలవుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానించి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి ఖర్చుతో పోల్చితే కనీసం 150 శాతం ఆదాయం రైతులకు రావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ధాన్యంతో పాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ను ఇటీవల పెంచినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 ఏళ్ల పాలన, అజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా కాకినాడ జిల్లాలో పర్యటించినట్లు తెలిపారు. కాకినాడ అర్బన్ పరిధిలో రూ. 114 కోట్లతో ఏర్పాటుచేస్తున్న 100 పడకల ఈఎస్ఏ ఆసుపత్రి ఈ ప్రాంత కార్మికులకు వరమని పేర్కొన్నారు. వివిధ పరిశ్రమలు, సంస్థల కార్యకలాపాలకు నెలవుగా ఉన్న కాకినాడ ప్రాంత కార్మికులకు ఈ ఆసుపత్రి ద్వారా సేవలు అందుతాయన్నారు. ఈ ఆసుపత్రిని మంజూరు చేసినందుకు కాకినాడ ప్రజల తరపున గౌరవ ప్రధానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నీటి సరఫరా, గృహ నిర్మాణం, రహదారులు, జాతీయ రహదారులు తదితరాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలు, మిషన్లు అమలుచేస్తున్నట్లు కేంద్ర మంత్రి మురళీధరన్ తెలిపారు. పర్యటనలో జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఎంహెచ్వో డా. ఆర్.రమేష్, కాకినాడ డీఎల్డీవో పి.నారాయణమూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో గోశాల ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన గోశాలను సోమవారం కమిటీ సభ్యులు ప్రారంభించారు. తొలుత గోశాలలోకి గోమాతను ప్రవేశింపజేసి అనంతరం కమిటీ సభ్యులు ప్రవేశించారు, గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలు పొంగించి, లక్ష్మీ గణపతిహోమాలు, పూజలు నిర్వహించారు, మహిళలు ఆలయ మండపంలో లలిత, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# వడగాల్పులపై హెచ్చరిక

రాష్ట్రంలో ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి డా.బిఆర్ అంబేద్కర్ తెలిపారు. రేపు 43 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 266 మండలాల్లో వడగాల్పులు, ఎల్లుండి 56 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 294 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

సోమవారం మన్యం జిల్లా సాలూరులో 44.9శీ%జ%, తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 44.8శీ%జ%, తిరుపతి జిల్లా పెద్ద కన్నాలిలో 44.5శీ%జ%, ప్రకాశం జిల్లా దొనకొండ, కాకినాడ జిల్లా కరపలో 43.8శీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. అలాగే 46 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 184 మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు.

ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపుఅక్కడక్కడ ఈదురగాలులతో కురిసే వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే కూలీలు, పశు-గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదన్నారు.

# ఎపిటిఎఫ్ మాజీ అధ్యక్షులు మార్పు బాల కృష్ణమ్మ జయంతి. జూన్ 13



ఉద్యమ నాయకులు మార్పు బాలకృష్ణమ్మ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు. ఈయన జూన్ 13, 1930 శ్రీకాకుళం జిల్లా మందస మండలం భిన్నల మధనాపురం లో జన్మించారు. ఈయన తండ్రి పద్మనాభం. ఈయన తండ్రి నుండి కమ్యూనిస్ట్ రాజకీయాలను వంట పట్టించుకున్న. మరణించే నాటికి వరకు అదే రాజకీయ ఒరవడిలో రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో ఇతర ప్రజా సంఘాలలో కలిసి పనిచేశారు. మార్పు బాలకృష్ణమ్మ కు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మార్పు బాలకృష్ణమ్మ విద్యార్థి దశ నుండే ప్రగతి భావాలను కలిగి ఉండేవారు. ఉపాధ్యాయ శిక్షణ అనంతరం ఎయిడెడ్ పాఠశాలలో టీచర్ గా చేరి ఉపాధ్యాయ ఉద్యమంలో చేరారు. తర్వాత ఆయన ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు గా అవతరించారు. ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ను 1960 లో ప్రారంభించి మిలిటెంట్ పోరాటాలను నడిపించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో ధర్నా వంటి కొత్త పోరాట రూపాలను ప్రవేశ పెట్టి విజయం సాధించారు. మార్పు బాలకృష్ణమ్మ 1969 జూన్ లో గుడివాడ లో జరిగిన ఏపిటీఫ్ సభల్లో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1970 లో పార్వతీపురం కుట్ర కేసులో అరెస్ట్ అయ్యారు. రెండున్నర సంవత్సరాల పాటు సోంపేట, విశాఖపట్నం, రాజమండ్రి తదితర జైలు లలో ఉండి తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. 1974 నుండి 1985 వరకు ఉత్తర సర్కార్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసన మండలి సభ్యులుగా కొనసాగారు. శాసన మండలి ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు నాయకుడిగా ఉండి శాసన మండలి ని ఉపాధ్యాయ ఉద్యమ వేదికగా మార్చగలిగారు. 1987 లో ఏపిటీఫ్ ను పునర్వ్యవస్థీకరించిన తర్వాత 2008 వరకు ప్రధాన కార్యదర్శిగా ను కొనసాగారు. ఉపాధ్యాయ ఉద్యమ కర్తగా అనేక విజయాలు సాధించారు. ఈయన జనవరి 6, 2013 న హైదరాబాద్ లోని ఒక ప్రవేట్ ఆసుపత్రిలో మరణించారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

# "డయల్ యువర్ మేయర్" కు 15, "జగనన్నకు చెబుదాం"కు 88 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "డయల్ యువర్ మేయర్" కు 15, "స్పందన"కు 88 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "స్పందన" కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఆ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో 15 అర్జీలు వచ్చాయని, వాటిలో విభాగాల వారీగా ఇంజినీరింగ్ కు 7, టౌన్ ప్లానింగ్ కు 5, డిసి(రెవెన్యూ) కు 1, పబ్లిక్ హెల్త్ కు 1, యుసిడి కు 1 వచ్చాయి. అలాగే "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 88 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 11, మూడువ జోన్ కు 10, నాల్గవ జోన్ కు 6, ఐదవ జోన్ కు 10, ఆరువ జోనుకు 26, ఏడవ జోన్ కు 3, ఎనిమిదివ జోన్ కు 3, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 19 ఫిర్యాదులు, మొత్తము 88 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %డ% అక్కౌంట్స్ కు 4, రెవెన్యూ కు 4, పబ్లిక్ హెల్త్ కు 6, టౌన్ ప్లానింగ్ కు 42, ఇంజినీరింగ్ కు 27, యుసిడి కు 5 ఫిర్యాదులు వచ్చాయి. , వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, పి.ఓ.(యుసిడి) సూర్య కళ, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10 వ వార్డులో సిసి రోడ్లు కాలువలకు శంకుస్థాపన



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10వ వార్డు, సుందర్ నగర్ లో వీధి రోడ్లు, కాలువలు మరమ్మత్తులు కోసం 10 వ వార్డు జీవీఎంసీ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో10వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, వార్డు కార్యదర్శి కె. సత్యనారాయణ, వి, అప్పారావు, సిహెచ్ శ్రీనివాసరావు, మద్దిల రాజేష్,సుందరనగర్ సంఘం సభ్యులు కనకల రామారావు, లూకాలాపు కృష్ణరావు,గంగుల ఆనంద్, రమణ, కె, వెంకటరామారావు, మొకర వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో స్పందనకు 302 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరు కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ.. డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణిబీ బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ఈడీలు ఎస్.వీ.ఎస్. సుబ్బలక్ష్మి, డీఎస్ సునీత, కెఎస్సీఈజెడ్ ప్రత్యేక డీప్యూటీ కలెక్టరు కె మనోరమలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 302 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనలో దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే విధంగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తప్పనిసరిగా గడువులోపు సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు ప్రత్యేక కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలాండ్లో ఈ భారత రాజును దూషిస్తే మరణశిక్ష

కానీ భారతీయులకు ఆయనెవరో కూడా తెలియకుండా చేసిన గొప్ప విద్యా విధానం మనది!

పోలాండ్‌కు భారతదేశంపై అంత మమకారం ఎందుకు? ఏ రకంగా వారిని మనం కాపాడాము?? ఇజ్రాయిల్ లాగానే మొదటి ప్రిఫరెన్స్ ఇచ్చే పోలాండ్ వాసుల ఒకప్పటి ధయనీయమైన కథ?

పోలాండ్‌పై హిట్లర్ రెండో ప్రపంచయుద్ధం ప్రారంభించినప్పుడు, ఆ సమయంలో పోలెండ్ సైనికులు తమ దేశానికి చెందిన 500 మంది మహిళలను, దాదాపు 200 మంది పిల్లలను సముద్రంలో ఒక ఓడలో వదిలి, ఏ దేశానికి ఆశ్రయం లభిస్తుందో అక్కడికి తీసుకెళ్లమని కెప్టెన్‌కి చెప్పారు, ప్రాణం ఉంటే... బతికితే మళ్లీ కలుద్దాం!

500 మంది శరణార్థులు పోలాండ్ మహిళలు, 200 మంది చిన్నారులతో నిండిన ఆ ఓడ ఇరాన్‌లోని ఓడరేవుకు చేరుకుంది,అ దేశస్తులు ఎవరికీ ఆశ్రయం ఇవ్వలేదు,

మళ్లీ అలా వెల్తూ వెల్తూ అదాన్‌లో ఆగారు కానీ అక్కడ కూడా ఉండడానికి వారికి అనుమతి లభించలేదు.. చివరికి, సముద్రంలో తిరుగుతున్న ఒక ఓడ మన దేశానికి వచ్చింది.

అది గుజరాత్‌లోని జామ్‌నగర్ ఒడ్డున....

అప్పటి జామ్‌నగర్ రాజు "జామ్ సాహబ్ దిగ్విజయ్ సింగ్" తన రాజభవనాన్ని 500 మంది స్త్రీలు మరియు 200 మంది పిల్లలకు బస ఏర్పాట్లు చేయడమే కాకుండా ఆ పిల్లలను తన రాష్ట్రంలోని బాలచాడి లోని సైనిక్ పాఠశాలలో చదివించే ఏర్పాటు చేశాడు. ఈ శరణార్థులు తొమ్మిదేళ్లు జామ్‌నగర్‌లో నివసించారు.

అదే శరణార్థి పిల్లల్లో ఒకరు తరువాత పోలాండ్ ప్రధానిలి అయ్యారు....

నేటికీ ప్రతి సంవత్సరం ఆ శరణార్థుల వారసులు జామ్‌నగర్‌కు వచ్చి తమ పూర్వీకులను స్మరించుకుంటున్నారు.

పోలాండ్ రాజధాని వార్సాలోని అనేక రహదారులకు "మహారాజా జామ్ సాహబ్" పేరు పెట్టారు, పోలాండ్‌లో ఆయన పేరు మీద అనేక ప్రణాళికలు అమలు చేయబడ్డాయి. ప్రతి సంవత్సరం పోలాండ్ వార్తాపత్రికలలో "మహారాజా జామ్ సాహబ్ దిగ్విజయ్ సింగ్" గురించి కథనం ప్రచురించబడుతుంది. ప్రాచీన కాలం నుండి భారతదేశం ప్రపంచానికి వసుధైక కుటుంబం మరియు సహనం అనే పాఠాన్ని బోధిస్తోంది, మరియు నేటి కొత్త నాయకులు, కుండ జర్నలిస్టులు, మలచా మొదలైనవారు భారతదేశ సహనాన్ని ప్రశ్నిస్తున్నారా?

రాజు లిజామ్ దిగ్విజయ్ సింగ్ జడేజాలి వారి పరిస్థితిని చూసి ఆశ్రయం ఇచ్చారు. ఆశ్రయం ఇవ్వడమే కాకుండా, వారి పిల్లలకు సైనిక శిక్షణ ఇచ్చి, వారికి యుద్ధవిద్యలు నేర్పించారు, తరువాత ఆయుధాలు ఇచ్చి పోలాండ్‌కు పంపారు, అక్కడ వారు జామ్‌నగర్ నుండి నేర్చుకున్న సైనిక శిక్షణతో దేశాన్ని పునరుద్ధరించారు.

నేటికీ పోలాండ్ ప్రజలు వారిని ఆహార ప్రదాతలుగా పరిగణిస్తున్నారు. పోలాండ్ రాజ్యాంగం ప్రకారం, లిజామ్ దిగ్విజయ్ సింగ్ వారికి దేవుడు లాంటివాడు. అందుకే నేటికీ వారిని సాక్షులుగా పరిగణిస్తూ నేతలు పార్లమెంట్‌లో ప్రమాణం చేస్తారు.

భారతదేశంలో దిగ్విజయ్ సింగ్ గారిని అవమానిస్తే, ఇక్కడ లా అండ్ ఆర్డర్‌లో శిక్షించే నిబంధన లేదు. కానీ అదే తప్పు పోలెండ్ లో చేస్తే ఫిరంగికి కట్టేసి పేల్చేస్తారు.

ఈ పోలాండ్ ప్రజలు "జామ్‌నగర్ మహారాజా దిగ్విజయ్ సింగ్ జడేజా" పేరుతో ఎందుకు ప్రమాణం చేస్తున్నారో తెలుసా?

ఉక్రెయిన్ నుండి వచ్చే భారత ప్రజలను వీసా లేకుండా తమ దేశంలోకి ప్రవేశించడానికి పోలాండ్ ఎందుకు అనుమతిస్తుందో తెలుసా?

జామ్ సాహిబ్ చేసిన ఆ పనిని పోలాండ్ నేటికీ మరచిపోలేదు. కాబట్టి ఈ రోజు భారతదేశం వీసా లేకుండా వచ్చేవారిని అనుమతిస్తోంది. వారికి అన్ని విధాలుగా సహాయం చేస్తున్నారు.

భారతదేశ చరిత్ర పుస్తకాలలో దిగ్విజ్ సింగ్ గురించి ఎప్పుడైనా బోధించారా? పోలాండ్ పౌరుడు ఒక భారతీయుడిని, "మీకు "జామ్‌నగర్ మహారాజా దిగ్విజయ్ సింగ్" తెలుసా?" అని అడిగితే, ఉక్రెయిన్‌లో డాక్టర్ చదవడానికి వెళ్లిన భారతీయ విద్యార్థుల్లో యాక్షన్ అనేదే లేదు !

లేదు, మనల్ని దాని స్వంత మూలాల నుండి దూరం చేసిన అటువంటి విద్యా వ్యవస్థకు సిగ్గుపడదాము !

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# పవిత్ర మీడియా రంగానికి రంగులు అద్ద వద్దు

"శకునం చెప్పే బల్లి కుడితి తొట్టిలో పడి చచ్చింది "అన్న తెలుగు ప్రాఖ్యత సామెత తెలిసిందే . అలాగే ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన మీడియా రాష్ట్రంలో ఎల్లో, కూలి నీలి మీడియా అంటూ వివిధ పేర్లతో విడిపోయి ప్రజాధారణ లేక సర్క్యులేషన్ కి బదులు క్వింటాళ్ళ తూకాల లెక్కన పొట్లాలకు అమ్మకానికెళుతూ కొనఊపిరితో కొట్టుమిట్టాడుతోంది మీడియా రంగం ముఖ్యంగా తెలుగు మీడియా . ఇది పత్రికా స్వేచకు,ప్రజాస్వామ్యానికి పెను ముప్పు అని చెప్పక తప్పదు.కాగా

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ యుద్ధం పార్టీల మధ్యేకాక కులాల మధ్య కూడా కుంపట్లు రాజేసి ఆ కుల అగ్ని రవ్వల మధ్య పాలన సాగించటం ఎప్పుడో మొదలైంది.అది రాను రాను వెర్రి తలలు వేసి మన తన వాదుగా సాగుతోంది. అయితే కొన్నేళ్లుగా పచ్చ మీడియా, నీలి కూలి మీడియాగా విడగొట్టపడిన పిచ్చి కాస్తా ముదిరి సగటు పాఠకుడికి ఏది నిజమో ఏది అసత్యమో అనే విషయం తెలియకుండా ప్రపంచంలోనే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ, ఫోర్త్ ఎస్టేట్ గా వాసి కెక్కిన మీడియా రంగానికి కూడా ఈ జాడ్యం అంటించేశారు. ఎవరికి ఇష్టమైనది మాత్రమే లేదా ఎదుట పార్టీ వ్యక్తుల పై మాత్రమే బురద చిమ్మే వార్తలు రాస్తూ ఏది వాస్తవమో ఏది అవాస్తవమో తెలిసికోలేని సంధిగ్ధంలోకి సగటు పాటకుడిని నెట్టేశారు. పేపర్ కి నెలచందా కట్టి ఎవరికి కావలసింది వారు రాసుకోవటం ఒకరిపై మరొక పార్టీ బురద జల్లుకోవటం లాంటి నియంత్రణలేని, వ్యక్తిగత విమర్శలను కూడా పాఠకుడు కొనుక్కుని మరీ చదవాల్సినా దూరవస్థ రావటం చూస్తే ఈ పత్రికా స్వేచ్ఛ ఎటువైపు వెళుతోందో అర్థంకాని ప్రమాధకర స్థితి ఉందని పలువురు వాపోతున్నారు.అలాగని అన్ని మీడియా హౌస్ లను ఇలా ఒకేగాడిన కట్టలేము. తటస్థముగా ఉంది క్వింటాల్ లెక్కన అమ్మని పత్రికలు కూడా ఉన్నాయనేది గమనార్హం.పైగా అందరూ అన్ని పేపర్లు కొని చదవలేరు కనుక ఒక దానిలో వచ్చింది మరొక దానిలో కొన్ని వార్తలు అసలు కన్పించక పోవటం లేదా ఈ ఎల్లో నీలి కూలి పత్రికలే కొన్నిటిని రాయకుండా సెన్సార్ విధిస్తున్నాయో తెలియని స్థితి.

అసలు ఎల్లో జర్నలిజం గూర్చి వివరించాలంటే -

ఎల్లో జర్నలిజం లేదా ఎల్లో మీడియా అనేవి జర్నలిజం టెక్నిక్‌లలో వార్తల సంఘటనల అతిశయోక్తులు , కుంభకోణం లేదా సంచలనాలు ఉండవచ్చు . ఎల్లో జర్నలిజం అనే పదాన్ని నేడు వృత్తిపరమైన లేదా అనైతిక పద్ధతిలో వార్తలను పరిగణిస్తున్న ఏదైనా జర్నలిజాన్ని ఖండించడానికి ఒక అవమానకరమైనదిగా అంతర్జాతీయంగా ఉపయోగించబడుతొంది

అమెరికాలో దీన్ని "చెక్‌బుక్" జర్నలిజం అని కూడా పిలుస్తారు , ఇది వార్తా విలేఖరులు తమ సమాచారం యొక్క సత్యాన్ని లేదా ఖచ్చితత్వాన్ని ధృవీకరించకుండా మూలాలను చెల్లించడం వివాదాస్పద పద్ధతి. ఎల్లో జర్నలిజం లేదా ఎల్లో మీడియా అనేది చాలా వాస్తవ వార్తలను వాస్తవాలుగా నివేదించని జర్నలిజమే అని పేర్కొనవచ్చు . పైగా ఈ ఎల్లో జర్నలిజం మరింతగా వార్తాపత్రికలను విక్రయించడానికి ప్రజల దృష్టిని ఆకర్షించే షాకింగ్ హెడ్‌లైన్‌లను ఉపయోగిస్తు పాఠకులను పెంచుకునే దుర్మార్గమైన చర్య కూడా అని చెప్పాలి. పైగా ఎల్లో జర్నలిజంలో అతిశయోక్తి వాస్తవాలు లేదా పుకార్లను వ్యాప్తి చేయడం వంటివి ప్రజలను పక్కదారి పట్టించేలా ఉండవచ్చు కూడా.

ఎల్లో మీడియా వార్తాపత్రికలు క్రీడలు మరియు రాజకీయ కుంభకోణాలు వంటి వివిధ రకాల వార్తల గురించి అనేక కాలమ్‌లు మరియు మొదటి పేజీ ముఖ్యాంశాలను కలిగి ఉంటాయి . అవి బోల్డ్ లేఅవుట్‌లను (పెద్ద హెడ్డింగులు మరియు ఆకర్షణీయ రంగుల లే అవుట్ తో) పెట్టటమే కాక వాటికి పేరులేని మూలాలను ఉపయోగించి నివేదించబడిన కథనాలను ఉపయోగిస్తారు. ఇతర వార్తాపత్రికల కంటే ఎక్కువ మంది పాఠకులను పొందేందుకు పోటీ కారణంగా 1900లో న్యూయార్క్ నగరంలో కొన్ని పెద్ద వార్తాపత్రికల గురించి కూడా ఈ ఎల్లో జర్నలిజం పదాన్ని తరచుగా అప్పట్లో ఉపయోగించారు .

1941లో, ప్రముఖ కార్టూన్ జర్నలిస్ట్ ఫ్రాంక్ మోట్ పసుపు జర్నలిజంలో ఐదు అంశాలు ఉన్నాయని చెప్పాడు. అవి

ప్రజలను భయపెట్టడానికి ఉద్దేశించిన భారీ ప్రింట్‌లో ముఖ్యాంశాలు, తరచుగా చాలా ముఖ్యమైనవి కాని వార్తలు అనేక చిత్రాలు లేదా డ్రాయింగ్‌లను ఉపయోగించడం

నకిలీ ఇంటర్వ్యూలు , పూర్తి నిజం చెప్పని ముఖ్యాంశాలు, సూడో సైన్స్ (నకిలీ సైన్స్) మరియు తాము నిపుణులు అని చెప్పుకునే వ్యక్తుల నుండి తప్పుడు సమాచారాన్ని ఉపయోగించడం

ఆదివారం వార్తాపత్రిక యొక్క పూర్తి-రంగు భాగాలు, సాధారణంగా కామిక్ స్ట్రిప్స్‌తో ఉంటాయి (ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్‌లో సాధారణం ).

వ్యవస్థకు వ్యతిరేకంగా "అండర్ డాగ్" వైపు తీసుకోవడం లాంటివి కూడా సర్వ సాధారణం గా ఉండేవని ఫ్రాంక్ మోట్



ఒక మసాలా షాపులో మడతవిప్పని ఒక ప్రముఖ దినపత్రిక కాపీలు

వివరించాడు.

ఎల్లో జర్నలిజం లేదా ఎల్లో మీడియా అనేవి జర్నలిజం టెక్నిక్‌లలో వార్తల సంఘటనల అతిశయోక్తులు , కుంభకోణం లేదా సంచలనాలు ఉండవచ్చు . ఎల్లో జర్నలిజం అనే పదాన్ని నేడు వృత్తిపరమైన లేదా అనైతిక పద్ధతిలో వార్తలను పరిగణిస్తున్న ఏదైనా జర్నలిజాన్ని ఖండించడానికి ఒక అవమానకరమైనదిగా ఉపయోగించబడుతోంది.

అమెరికాలో దీన్ని "చెక్‌బుక్" జర్నలిజం అని కూడా పిలుస్తారు , ఇది వార్తా విలేఖరులు తమ సమాచారం యొక్క సత్యాన్ని లేదా ఖచ్చితత్వాన్ని ధృవీకరించకుండా మూలాలను చెల్లించడం వివాదాస్పద పద్ధతి. ఎల్లో జర్నలిజం లేదా ఎల్లో మీడియా అనేది చాలా వాస్తవ వార్తలను వాస్తవాలుగా నివేదించని జర్నలిజమే.ఇది మరింత వార్తాపత్రికలను విక్రయించడానికి ప్రజల దృష్టిని ఆకర్షించే షాకింగ్ హెడ్‌లైన్‌లను ఉపయోగిస్తుంది . ఎల్లో జర్నలిజంలో అతిశయోక్తి వాస్తవాలు లేదా పుకార్లను వ్యాప్తి చేయడం వంటివి ఉండవచ్చు కూడా

ఎల్లో మీడియా వార్తాపత్రికలు క్రీడలు మరియు రాజకీయ కుంభకోణాలు వంటి వివిధ రకాల వార్తల గురించి అనేక కాలమ్‌లు మరియు మొదటి పేజీ ముఖ్యాంశాలను కలిగి ఉంటాయి . వారు బోల్డ్ లేఅవుట్‌లను (పెద్ద హెడ్డింగులు మరియు ఆకర్షనీయ రంగుల లే అవుట్ తో) పెట్టటమే కాక వాటికి పేరులేని మూలాలను ఉపయోగించి నివేదించబడిన కథనాలను ఉపయోగిస్తారు. ఇతర వార్తాపత్రికల కంటే ఎక్కువ మంది పాఠకులను పొందేందుకు పోటీ కారణంగా 1900లో న్యూయార్క్ నగరంలో కొన్ని పెద్ద వార్తాపత్రికల గురించి కూడా ఈ ఎల్లో జర్నలిజం పదాన్ని తరచుగా అప్పట్లో ఉపయోగించారు .

1941లో, ఫ్రాంక్ మోట్ పసుపు జర్నలిజంలో ఐదు అంశాలు ఉన్నాయని చెప్పాడు

ప్రజలను భయపెట్టడానికి ఉద్దేశించిన భారీ ప్రింట్‌లో ముఖ్యాంశాలు, తరచుగా చాలా ముఖ్యమైనవి కాని వార్తలుఅనేక చిత్రాలు లేదా డ్రాయింగ్‌లను ఉపయోగించడం

నకిలీ ఇంటర్వ్యూలు , పూర్తి నిజం చెప్పని ముఖ్యాంశాలు, సూడో సైన్స్ (నకిలీ సైన్స్) మరియు తాము నిపుణులు అని చెప్పుకునే వ్యక్తుల నుండి తప్పుడు సమాచారాన్ని ఉపయోగించడం ఆదివారం వార్తాపత్రిక యొక్క పూర్తి-రంగు భాగాలు, సాధారణంగా కామిక్ స్ట్రిప్స్‌తో ఉంటాయి (ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్‌లో సాధారణం )

వ్యవస్థకు వ్యతిరేకంగా "అండర్డాగ్" వైపు తీసుకోవడం లాంటివి సర్వ సాధారణం గా ఉండేవని ఫ్రాంక్ మోట్ వివరించాడు.

మీడియా ప్రజాస్వామ్యాన్ని నాల్గవ స్తంభంగా సూచించే మరియు విస్తృతమైన వ్యాప్తిని కలిగి ఉన్న భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో, నిష్పాక్షికంగా వ్యవహరించడం మీడియా సంస్థల నైతిక బాధ్యత. అయితే ఈ పరిస్థితికి దారితీసేది ఏమిటి? సమాధానం ఒక బిలియన్ల జనాభా వున్న దేశంలో, ప్రతి ఒక్కరూ ఒక అభిప్రాయాన్ని అంగీకరించి, ఒక నిర్ధారణకు చేరుకోవడం అసాధ్యం. రాజకీయ ప్రయోజనాలు మరియు స్వార్థ ప్రయోజనాలతో ఈ వ్యాపార అభివృద్ధికి భారతదేశం గురించి ప్రత్యేకంగా చెప్పాలంటే, పెద్ద సంఖ్యలో మీడియా సంస్థలు ఏదో ఒక పార్టీ లేదా ఇతర సభ్యుల యాజమాన్యంలో ఉన్నాయి. ఇది ఈ జర్నలిస్టుల విశ్వసనీయతను మరింత ప్రశ్నార్థకం చేస్తుంది మరియు అందుకే, ఎల్లో జర్నలిజం పుట్టింది!

వార్తలను 'బ్రేక్' చేసి, అవసరమైన వార్తల స్థానంలో స్పాన్సర్ చేసిన ఆలోచనను ప్రచారం చేయాలనే పిచ్చి తొందరలో, ఎల్లో జర్నలిజం నెమ్మదిగా దేశాన్ని నాశనం చేస్తోంది. ఎక్కువ మంది పాఠకులు,వీక్షకులు మరియు ఎక్కువ దృష్టిని కలిగి ఉన్న నేటి జర్నలిజం భారతీయ ప్రజల మనో భావాలతో ఆడుతోంది. పైగా స్పష్టంగా సాధారణ ప్రజల భావాలతో ఆడుతున్నారు మరియు జాతీయ సమైక్యత స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు.

విషయం ఏమిటంటే, ఈ చీకటి సంచలనం వలన భారతదేశ ఆలోచనకు భారీ ముప్పును కలిగిస్తే, మనం దానిని ఎలా అరికట్టగలం లేదా తొలగించగలం? మీడియాను నియంత్రించడం ప్రజాస్వామ్యానికి మళ్లీ ప్రమాదకరం మరియు దాని ప్రస్తుత ఉనికి ఇప్పటికే మనందరినీ కలవరపెడుతోంది! ఈ పరిస్థితిలో మీడియా నియంత్రణే సమాధానం. ప్రభుత్వం లేదా దాని ఏజెన్సీ ద్వారా పూర్తిగా అధిగమించడం కాదు కానీ పార్లమెంటు అమలు చేసే ప్రవర్తనా నియమావళి అవసరం. ఇది ఈ ప్రజాస్వామ్య దేశంలోని మీడియాను కించపరచడం ఎంతమాత్రం కాదు, కానీ ఎల్లో జర్నలిజం చేతులు కట్టివేస్తుంది, ఇక్కడ తెలివిలేని అంశాలు ముఖ్యాంశాలుగా మారవు మరియు జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై తగిన శ్రద్ధ చూపటం జరుగుతుంది.

ఇది ఎల్లో మీడియా అయినా, ప్రస్తుతం ప్రతి ఆరోపణ తప్పా ఇంకా సరైన నిర్వచనం లేని "నీలి కూలి మీడియా"కి అయినా వర్తిస్తుంది.

తటస్థంగా వున్న మీడియాకి అది రాసే వార్తలు, లేదా ఛానెళు పదికాలాలపాటు పదిలంగా నే ఉంటాయన్న విషయం పూర్వం నుండి వున్న మీడియా హౌస్ ల చరిత్ర చూస్తే తెలుస్తుంది. అవి తన పని తాను చేసుకుంటూ విద్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తూనే ఉన్నాయి. అలాంటి తటస్థ మీడియా హౌస్ ఫౌండర్ల ఆశయాలు నిలిపెందుకు కృషి చేస్తూనే వున్నాయి.

అయితే "మఖలో పుట్టి పుబ్బలో పోతాయి "అన్నట్లు కొన్ని పత్రికలు ఛానెళ్ళు అత్యధిక సర్క్యులేషన్ కలిగినవిగా చూపుతూ ప్రకటనరేట్లు భారీగా వసూలుచేస్తున్నాయి. కానీ అలాంటి వాటికి పచ్చ మీడియా, నీలి కూలి మీడియా లాంటి అపప్రధకు గురై విసుగు చెందిన పాఠకులు పేపర్లు కొని చదవకపోవటం లాంటి కారణంతో సర్క్యులేషన్ లేక, ప్రభుత్వ నిబంధనలకోసం ప్రచురించటం తప్పని సరో ఏమో కానీ క్వింటాలుకి 4500నుండి 5500 వరకు మడతవిప్పకుండానే హొటల్లు, కిరాణాకొట్లు, మషాలా బళ్ళు ఇలా అనేక వ్యాపార సంస్థల్లో అమ్మబడుతు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి.

ఇలాంటివి వినటానికే బాధ కలిగించే క్వింటాళ్ల లెక్కన అమ్మకాలు చూస్తే పాఠకుల చేతుల్లో వుండాల్సిన పత్రికలు కాటాల్లోకి తూకానికి కొన్నిపేపర్లు వెళ్ళటం చూస్తే ఈ ఫోర్త్ ఎస్టేట్ భవిష్యత్ ఏమిటో అనే బాధ కలుగుతోంది.ఇకనైనా ఎల్లో,నీలి కూలి మీడియాలు అనే అపప్రథనుండి ఆ మాటకొస్తే ఆ మాటనుండి బయటపడి "పవిత్ర మీడియా రంగానికి రంగులు అద్దకుండా" నిష్కర్షగా నిజాయితీగా వున్నది ఉన్నట్లు పాఠకుల ముందు ఉంచాలి. లేదంటే అలాంటి పత్రికలను రానున్న జనరేషన్ మ్యూజియం లలో మాత్రమే చూసే పరిస్థితి రావచ్చు.

ఇక పార్టీలంటారా అవి ఎవర్ గ్రీన్. ప్రజాస్వామ్యం ముద్ర ఉన్నంతవరకు పార్టీలుంటాయి. కాకపోతే అటెండర్కి కూడా కనీస విద్యార్హత ఉండాలి.అలాంటిది ప్రజాప్రతినిధులకు మాత్రం నిరక్షరాస్యుడు కూడా చట్టాలు చేసే చట్టసభకు రావచ్చు మీడియా పెట్టవచ్చు , తన ఇష్టానుసారంగా ఎల్లో నా లేక నీలికూలి వార్తలు అందించుకోవచ్చు. ఇంతటి గొప్ప అవకాశం భారత రాజ్యాంగంకల్పించిన అపూర్వ అవకాశం అనక తప్పదు.



చలాది పూర్ణచంద్ర రావు
9491545699

## కాలుష్య నియంత్రణకు సహకరించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖను కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు అందరి సహకారం అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా ఆరిలోవలోని తమ క్యాంప్ కార్యాలయం నుండి విధులలో భాగంగా ప్రజా రవాణా అయిన ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి చేరుకొని "డయల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తిరిగి బస్సులో తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా



ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, నగర ప్రజలు, వివిధ వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు కాలుష్య నియంత్రణకు సహకరించి వారంలో ఒక్క రోజు ప్రజారవాణాను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు ప్రతి సోమవారం తనతో పాటు జివిఎంసి ఉద్యోగులు తమ వాహనాలను వదిలి ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని తెలిపారు.


VASAVI ONLINE SERVICES
"ONE STOP SOLUTIONS FOR ALL ONLINE SERVICES"
" We Also Provide News Paper Advertisements"
PASSPORT | US VISA | PAN CARD
FOOD LICENSE | FIRM&SOCIETY REGISTRATION | BIRTH CERTIFICATES
DIGITAL SIGNATURE | MUTUAL FUNDS | IMPORT&EXPORT LICENSE
TRAVELS | GST REGISTRATION | LABOUR LICENSE Telangana
Email: vos24x7@gmail.com
V.CHAITANYA KUMAR
8019 24 24 24, 9133 84 84 84

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

HMDA PLOTS
DTCP PLOTS
FARMLAND PLOTS
AVAILABLE
LP & RERA Approved Projects
Spot Registration
Mumbai Highway
Srisailam Highway
Banglore Highway
Vijayawada Highway

Haritha Bhoomi Developers
GRACE US WITH YOUR PRESENCE,
ON THIS AUSPICIOUS OCCASION
Bhoomi Pooja
hmda APPROVED LAYOUT
@Ghatkesar
Residential HMDA Approved Layout
14th JUNE WEDNESDAY 2023
10:25AM
7993823056
www.harithabhoomi.com

COMFORT KRAFT INTERIA
One Stop For All Your Home Interior Needs
Carpenter Work
False Ceiling
Wall Painting
Modular Kitchen
Cupboards
Furnishing
Customized Wallpaper
Customized Curtains & Blinds
Sliding Mosquito Mesh with Honey Comb Partition
Customized Service
100% Quality Assurance
Experienced Manufacturing Personals
7569977133
Murad Nagar, Mehdipatnam

PLOT FOR SALE
EAST FACING
440 SQ YARDS
(50*80)
Near INS KALINGA
Bheemili Road
Sq yard 17500/-
LRS Not Paid
Contact 8977899939

జై శ్రీమన్నారాయణ
శ్రీమతే రామానుజాయ నమః
శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆశ్రమం, దివ్య సాకేతం,
భాగ్య నగరం లో ఉపనయనములు, సమాశ్రయణములు జరుగుతున్నవి.
సామూహిక ఉపనయములు:
తేది: జూన్ 08, 2023:
సమాశ్రయణములు :
తేది: జూన్ 11, 2023:
వేదిక: దివ్య సాకేతం, ముచ్చింతల్, భాగ్య నగరం. వివరాలకు: ఫో: 7382046888, 7901422022
సదా భగవత్ భాగవత ఆచార్య సేవలో...
శ్రీ వైష్ణవ సంప్రదాయ సమాచార, ప్రచార కేంద్రం
Sri Vaishnava Services Info Centre
Visakhapatnam
Phone 9246674585
Whatsapp 9246673421


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.